# మనం

అనంతపురం / శ్రీ సత్యసాయి జిల్లా

గురువారం - 10 - అక్టోబర్ - 2024 : పేజీలు 8


## నా నుంచే నియోజకవర్గంలో టిడిపి సభ్యత్వ నమోదు



- టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమంకు శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే దగ్గుపాటి
- టీడీపీలో సభ్యత్వం ఉన్నవారు మా కుటుంబ సభ్యులతో సమానం

**అనంతపురం అక్టోబర్ 09 మనంన్యూస్ ప్రతినిధి :** అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమానికి బుధవారం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ శ్రీకారం చుట్టారు. నగరంలోని 43వ డివిజన్ లో పండుగ వాతావరణంలో టిడిపి సభ్యత్వ నమోదు

మిగతా 2లో

## ఈ-పంట నమోదుపై సూపర్ చెక్

పూలకుంటలో సూపర్ చెక్ నిర్వహించిన జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్



**అనంతపురం, అక్టోబర్ 09 మనం న్యూస్ ప్రతినిధి :** అనంతపురం రూరల్ మండలం పూలకుంటలో ఈ-పంట నమోదుపై సూపర్ చెక్‌ను జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ బుధవారం నిర్వహించారు. చియ్యేడు రెవెన్యూ పొలం, పూలకుంట గ్రామం వద్ద రైతు అక్కమ్మకు చెందిన దానిమ్మ తోటలో సూపర్ చెక్ నిర్వహి ంచి, అందులో వచ్చిన డేటాని జిల్లా కలెక్టర్ నిర్ధారించారు. ఈ సందర్భంగా దానిమ్మ పంటను ఎప్పుడు

మిగతా 2లో

## ఉద్యాన పంటలే అనంత వ్యవసాయానికి ఊపిరి

- ఉద్యాన శాఖ అందిస్తున్న ప్రోత్సాహకాలను రైతలకు తెలియజేయండి
- ఉద్యానశాఖ అధికారులకు ఎమ్మెల్యే పరిటాలసునీత ఆదేశం
- క్యాంపు కార్యాలయంలో పలువురు అధికారులతో మర్యాదపూర్వక భేటి

**అనంతపురం అక్టోబర్ 9 మనం న్యూస్ :** తీవ్ర కరవుతో అల్లాడుతున్న అనంతపురం జిల్లాకు ఉద్యాన పంటలు ఊపిరి లాంటివని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. అనంతపురంలోని క్యాంప్ కార్యాలయంలో అనంతపురం రూరల్, ఆత్మకూరు, రాప్తాడు

మిగతా 2లో



# ప్రభుత్వ కబ్జా...!

- ఉద్యోగిని భర్తకు రూ, కోటి విలువైన ఇంటి పట్టా
- మాయమవుతున్న రూ, కోట్లు విలువైన నగరపాలక స్థలాలు
- స్వాధీనం చేసుకోవడంలో అధికార" పాలకులు చోద్యం



అనంతనగరంలోని గంగా గౌరి థియేటర్ పక్కన ఆ ప్రభుత్వ ఉద్యోగిని భర్త పొందిన పట్టాలోని ఇంటి స్థలం ఇదే





నగరపాలక స్థలానికి మంజూరు చేసిన నివేశిత స్థలం అప్పగింత పట్టా



అనంత నగర నడిబొడ్డునా ఉన్న ఆ స్థలం పక్కా గా నగరపాలక సంస్థది. ఈ విషయం నగరపాలక కార్యాలయంలోని రికార్డులు చెబుతాయి. ఎల్ పి నెంబర్ 6/ 83 లోని రిజర్వ్ ఓపెన్ స్పేస్. టీఎస్ నెంబర్ 2079 (బి)గా నమోదైనట్లు నగరపాలక కమిషనర్ తరపునా అనంతపురం రెవెన్యూ కార్యాలయానికి ఆర్ సి నెంబర్ 757/2023/జి1 లేఖ కూడా అందించారు. ఆ లెక్కలో స్పష్టంగా గంగా గౌరీ థియేటర్ కు పక్కన ప్రభుత్వ నగరపాలక కు చెందిన ఈ స్థలానికి వి.నల్లప్ప గారి కుమారుడు వి ఆదినారాయణకు పట్టా నెంబర్ 169/ 1428 మేరకు అప్పటి తహసిల్దార్ అన్వర్ హుషేన్ మంజూరు చేసిన విషయాన్ని తెలియజేస్తూ. ఈ పట్టా ఎంతవరకు నిజమైనదో తెలియజేయవలెనని కోరారు.

**అనంతపురం లీగల్ , అక్టోబర్ 9 మనం న్యూస్ :** అయితే అప్పట్లో తహసిల్దార్ కార్యాలయం వారు ఈ విషయాన్ని బయట పెట్టేందుకు ఎందుకు భయ పడినట్లు తెలిసింది. మరి ఈ స్థలం ఆక్రమించిన వారికీ రాజకీయంగా ఎవరైనా ఉన్నత నేత హస్తం ఉందా అని మనం పరిశీలన చేయగా దళిత సామాజిక వర్గానికి చెందిన ఓ మాజీ మంత్రితో ఆ పట్టా పొందిన వ్యక్తికి మంచి సంబంధాలు ఉన్న కారణంగానే ఆ స్థలం నుండి ఆయనను ఎవరు ఖాళీ చేయించలేకపోయారని తెలిసింది. ఇక్కడ మరో కొసమెరుపు ఏమిటంటే ఈ పట్టా పొందిన వ్యక్తి భార్య ప్రభుత్వ ఉద్యోగిని అని తెలిసింది. ఆమె ప్రస్తుతం తాడిపత్రి ట్రెజరీ విభాగంలో పనిచేస్తుందని సమాచారం. అలాంటి వ్యక్తికి అది కూడా భార్య ప్రభుత్వ ఉద్యోగి ఆయనటు వంటి వ్యక్తికి అది కూడా నగరపాలక అత్యంత

మిగతా 2లో

## అన్ని కేసులపై సిబ్బంది అవగాహన పెంచుకోవాలి



- శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ వి.రత్న

డిసిఆర్బి శాఖలో సిబ్బంది అన్ని కేసులపై అవగాహన పెంచుకొని పనిచేయాలని శ్రీ సత్య సాయి జిల్లా ఎస్పీ వి.రత్న సూచించారు. బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో డి సి,ఆర్.బిలోని అన్ని విభాగాల సిబ్బంది,తో సమీక్ష సమావేశం నిర్వహించారు.

**పుట్టపర్తి అక్టోబర్9మనంన్యూస్ :** ఈ సందర్భంగా క్రైమ్ కేసులు ఎస్సీ ఎస్టీ,లోకయుక్త,రౌడీషీటర్స్, చోరీలు, బోర్డర్ పోలీస్ స్టేషన్లో, జరిగే క్రైమ్స్, క్రిమినల్స్, ఫ్యాక్షన్ గ్రామాల అన్నిటి పైన ఎస్పీ సమీక్షిం చారు. జిల్లాలో జరిగే నేరాలపై ముందస్తుగా సిబ్బంది తెలుసుకునే అన్ని పోలీస్ స్టేషన్లలోని ఆయా సిబ్బందికి సమాచారం చేరవేయడం నేరాలు నియంత్రించడం

మిగతా 2లో



### గ్యాప్ ఫండింగ్‌కు నీతి అయోగ్ సానుకూలత

## అస్పత్రుల అభివృద్ధికి సహకరించాలి

వినోద్ పాల్‌ను కోరిన రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్



**అనంతపురంఅక్టోబర్ 09 మనంన్యూస్ ప్రతినిధి :** రాష్ట్రంలో రెండు, మూడు దశల్లో నిర్మించనున్న ప్రభుత్వ వైద్య కళాశాలలకు వయబిలిటీ గ్యాప్ ఫండింగ్‌ను అవసరాల మేరకు అందించడానికి నీతి అయోగ్ సానుకూలత వ్యక్తం చేసింది. న్యూఢిల్లీలో నీతి అయోగ్ సభ్యులు డాక్టర్. కె.వినోద్ పాల్‌తో బుధవారం రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ చర్చలు జరిపారు. ఈ అంశంపై రాష్ట్ర ప్రభుత్వ

మిగతా 2లో



# ఈ-పంట నమోదుపై సూపర్ చెక్

సాగు చేశారు, బోరు ఉందా, నీరు బాగా పడుతోందా, ఎన్ని ఎకరాల్లో పంటను సాగు చేశారు, తదితర వివరాలు రైతు నుంచి ఆరా తీశారు. కార్యక్రమంలో జిల్లా వ్యవ సాయ అధికారిణి ఉమామహే శ్వరమ్మ, ఎడిఏ. రవి, టెక్నికల్ ఆఫీసర్ శంకర్ లాల్, ఎఎంఓ శశికళ, ఎంపిటిసి భాస్కర్ రెడ్డి, ఏఈఓ మురళీకృష్ణ, విహెచ్ఏ కవిత, ఎంపిఈఓ శ్రావణి, తదితరులు పాల్గొన్నారు.



## అన్ని కేసులపై సిబ్బంది అవగాహన పెంచుకోవాలి

జరుగుతుంద న్నారు. ప్రధాన కేసులు అన్నిటిపైన దృష్టి పెట్టాలని ముందస్తు టెక్నాలజీని ఎలా ఉపయోగించుకోవాలో క్షుణంగా తెలుసుకోవాలని వారి యొక్క సమస్యలును అడిగి తెలుసుకున్నారు. అందరూ ఒక టీం వర్క్ గా పనిచేయాలని సూచించారు. ఈ సమావేశంలో డిసిఆర్‌బి, సిఐ శ్రీనివాసులు, ఐటీ కోర్ టీం సిబ్బంది సుదర్శన్ రెడ్డి,డి సిఆర్‌బి సిబ్బంది పాల్గొన్నారు.

## గ్యాప్ ఫండింగ్‌కు నీతి అయోగ్ సానుకూలత
## అస్పత్రుల అభివృద్ధికి సహకరించాలి..

ప్రతి పాదనల్ని సానుకూలంగా పరిశీలిస్తామని మంత్రికి వినోద్ పాల్ హామీ ఇచ్చారు. రాష్ట్రంలోని జిల్లా ఆసుపత్రులను పటిష్టం చేయడానికి సాయం కోరగా డాక్టర్ పాల్ సానుకూలంగా స్పందించారు. జిల్లా ఆసుపత్రుల్లో క్రిటికల్‌కేర్‌బ్లాకులఅభివృద్ధికి సాయంపై కూడా వారు పరస్పరం చర్చించారు. రాష్ట్రంలో15యాస్పిరేషనల్‌బ్లాకుల్లో వైద్య సేవల అభివృద్ధికి కేంద్ర సాయంపై కూడా చర్చించారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో స్థానిక పరిస్థితుల దృష్ట్యా మరికొన్ని అదనపు బ్లాకులను యాస్పిరేషన్ బ్లాకులుగా గుర్తించాలని మంత్రి సత్యకుమార్ యాదవ్ కోరారు.జల్ జీవన్ మిషన్‌ను సాగునీటిపథకాలతో అనుసంధానం చేయాలి. మంత్రి సత్యకుమార్ యాదవ్. ఉమ్మడి అనంతపురం జిల్లాలోని సాగు నీటి పథకాలతో జలజీవన్ మిషన్ ను అనుసంధానం చేయాలని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ నీతి అయోగ్ సభ్యులు డాక్టర్. వినోద్ పాల్ ను కోరారు.ఇందుకు స్పందించిన డాక్టర్. పాల్ సంబంధిత అధికారులతో చర్చిస్తా మని హామీ ఇచ్చారు.కాగా నీతిఅయోగ్‌సభ్యులుడాక్టర్‌వినోద్‌పాల్‌నురాష్ట్రపర్యటనకు మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆహ్వానించారు. ఇందుకు వినోద్ పాల్ అంగీకరించారు.

## నా నుంచే నియోజకవర్గంలో టిడిపి సభ్యత్వ నమోదు

కార్యక్రమం జరిగింది.కార్యక్రమంలో ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, జిల్లా టి.డి.పి అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఎమ్మెల్యేదగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ మాట్లాడుతూ వంద రూపాయలతో టిడిపి సభ్యత్వం తీసుకుంటే రు.5 లక్షల బీమా సౌకర్యం కలుగు తుందన్నారు.కార్యకర్తల కుటుంబాలకు కష్టం వస్తే.. ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా పిల్లల చదువులకు సాయం అందించడం జరుగు తుందన్నారు.తాము లక్ష మందికి తగ్గకుండా సభ్యత్వ నమోదు చేస్తామన్నారు. పార్టీలో కష్టపడ్డ ప్రతి ఒక్కరికీ గుర్తింపు లభించగలదన్నారు. తన గెలుపు కోసంకష్టపడినవ ఒక్కర్నీ తాను మరువనన్నారు. అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీ నారాయణ మాట్లాడుతూటిడిపిసభ్యత్వనమోదుకార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలన్నారు.టీడీపీపైనమ్మకంతోనేజిల్లాలో14అసెంబ్లీ, 2ఎంపీ స్థానాలను ప్రజలు గెలిపించారన్నారు. ప్రజల ఋణం తీర్చుకోలేనిదని అన్నారు.



# ఉద్యాన పంటలే అనంత వ్యవసాయానికి ఊపిరి

మొదటిపేజీ తరువాయి...

మండ లాలకి చెందిన హార్టికల్చర్ అధికారులు ఎమ్మెల్యే సునీతను కలిశారు. ఉద్యానశాఖ అధికారులతో జరిగిన ఈ సమావేశంలో మండలాల్లో సాగువుతున్న పంటల పరిస్థితులు.. అలాగే రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందుల గురించి చర్చించారు. వర్షాభావ పరిస్థితుల వలన ఖరీఫ్ లో పంటలు తీసుకునే అవకాశం లేకుండా పోయింది. ఇలాంటి పరిస్థితుల్లో బోర్లు, బావుల కింద ఉద్యాన పంటల సాగుతోనే రైతులు జీవనం సాగిస్తున్నారన్నారు. ఇలా ంటి సమయంలో వారిని మరింత ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. ఉద్యానశాఖ అందిస్తున్న పథకాల గురించి అధికారులు వివరించారు. ఎన్‌ఆర్ఈజీఎస్ పథకం కింద లబ్ది పొందని రైతులకు పండ్ల తోటల విస్తరణ పథకం కింద అనేక ప్రోత్సాహకాలు అందిస్తున్నట్లు అధికారులు వివరించారు. రైతులకు మామిడి, జామ, దానిమ్మ, సీతాఫలం, బొప్పాయి, డ్రాగన్ ఫ్రూట్, అంజూర, నేరేడు, ఎర్రచింత మొక్కల పెంపకానికి 5ఎకరాల లోపు 90శాతం, 5ఎకరాల పైన 70శాతం సబ్సిడీతో డ్రిప్ సౌకర్యం తో పాటు ప్రోత్సాహకాలు అందిస్తున్నట్లు వివరించారు. ఎస్సీ, ఎస్టీ రైతులకు బత్తాయి, అరటి తోటల విస్తరణకు ప్రోత్సాహకాలు అందిస్తున్నట్లు తెలిపారు. కుప్పం సీతఈ నుంచి కూరగాయల నారు తెచ్చుకొనే రైతులకు ప్రోత్సా హకం కింద ఒక హెక్టర్ కు 20వేలు సబ్సిడీ కూడా ఉందన్నారు. బంతి, చామంతి పూల తోటల పెంపకానికి 10నుంచి 15వేల వరకు సబ్సిడీ, కమ్యూనిటీ ఫారం పాండ్స్ కు 20లక్షలు, వ్యక్తిగత ఫారం పాండ్స్ కు 75వేలు ఇస్తున్నట్టు చెప్పారు. ద్రాక్ష, దానిమ్మ, అంజూర



పంటల రక్షణకు 50శాతం సబ్సిడీతో ఒక హెక్టర్ కు 32,500 మంజూరు చేస్తున్నట్లు వివరించారు. ప్యాక్ హౌస్ ల నిర్మానానికి 2లక్షలు, 75శాతం సబ్సిడీతో, ఏఫ్.పి.ఓ కలెక్షన్ సెంటర్స్ నిర్మాణానికి ఎంఐడీసీ కింద 6లక్షలు, ఆర్వైవై కింద 5.5 లక్షలు మొత్తం 11.50 లక్షలు మంజూరు చేస్తున్నా మన్నారు. 40శాతం సబ్సిడీతో తైవాన్, ట్రాక్టర్ల స్ప్రేయర్లు, 50శాతం సబ్సిడీతో మామిడి, అరటి పండ్లకు కవర్లు, 75శాతం సబ్సిడీతో ఆర్కేవీవై కింద సోలార్ కోల్డ్ రూమ్స్, కలెక్షన్ సెంటర్స్ మంజూరు చేస్తున్నట్టు చెప్పారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ ఉద్యానశాఖ నుంచి రైతులకు అందించే పథకాల గురించి ఎప్పటి కప్పుడు తెలిజేయాలన్నారు. ఈ ఖరీఫ్ లో ప్రభుత్వం ఉచితంగా పంటల బీమా అందిస్తోందన్నారు. ఈ క్రాప్ బుకింగ్ కూడా అన్ని పంటలకు ఉండేలా చూడాలన్నారు.

**ఎమ్మెల్యే సునీతను కలిసిన పలువురు అధికారులు :** అనంతపురంలోని క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే పరిటాల సునీతను నియోజకవర్గానికి చెందిన పలువురు అధికారులు కలిశారు. ఇటీవల సాధారణ బదిలీల్లో భాగంగా వచ్చిన అధికారులు ఎమ్మెల్యేతో మర్యాద పూర్వకంగా భేటీ అయ్యారు. అనంతపురం ఎంపిడిఓ, ఈఓఆర్డి, కనగానపల్లి ఎస్ఐ, రామగిరి డిప్యూటీ తహసీల్దార్ లు ఎమ్మెల్యేను కలవగా వారికి పలు సూచనలు చేశారు. ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండాలని.. వారికి ఏ సమస్యలు ఉన్నా వెంటనే స్పందించాలన్నారు. ముఖ్యంగా ప్రభుత్వం నుంచే అందే పథకాలు, సబ్సిడీలు ప్రజలకు అందేలా చూడాలన్నారు. లబ్ధిదారుల ఎంపిక విషయంలో ఎలాంటి రాజకీయాలు వద్దని.. అర్హతే ప్రామాణికంగా పథకాలు అందాలన్నారు. మీకు విధి నిర్వహణలో ఇబ్బందులు ఎదురైతే తన దృష్టికి తీసుకురావచ్చన్నారు. ప్రజలు ఎక్కడా ఇబ్బంది పడకుండా చూడాల్సిన బాధ్యత మీపై ఉందన్నారు.

**ఈనెల 11న విజయవాడలో జరిగే శక్తి విజయోత్సవంకి ఎమ్మెల్యే పరిటాల సునీతకు ఆహ్వానం :** దసరా పండుగ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన శక్తి విజయోత్సవం కార్యక్రమానికి రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతకు ఆహ్వానం అందింది. ఈనెల 11 విజయవాడ పున్నమి ఘాట్ లో ఈకార్యక్రమాన్ని భారీ స్థాయిలో నిర్వహిస్తున్నారు. ఏపీ పర్యాటకశాఖ ఆధ్వర్యంలో శక్తి, కరుణ మరియు సాధికారతను తెలియజేసేవిధంగాఈ వేడుకను నిర్వహించనున్నారు. పున్నమిఘాట్‌లో సాయంత్రం వేళ జరిగే ఈ కార్యక్రమానికి హాజరు కావాలని జిల్లా పర్యాటక శాఖ అధికారి జయకుమార్ ఎమ్మెల్యే సునీతను కలిసి ఆహ్వాన పత్రిక అందజేశారు.

# ప్రభుత్వ కబ్జా...!

మొదటిపేజీ తరువాయి...



ఈ స్థలం తమదేనని నగరపాలక కార్యాలయం వారు అనంతపురం తహసిల్దార్ కార్యాలయం వారికి పంపిన లేఖ

విలువైన స్థలాన్ని పట్టాగా ఎలా ఇచ్చారో అంత పట్టదం లేదు. ఈ విషయం అనంత నగరపాలక సంస్థలోని అధికార, ముఖ్య పాలకులకు తెలిసినప్పటికీ ఏ ఒక్కరు కూడా చర్యలు దిశగా, నగరపాలక స్వాధీనం దిశగా అడుగులు వేయకపోవడంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇలాంటి స్థలాలు అనంత నగరంలో చాలావరకు ఇలా దొంగ పట్టాలతో ఆక్రమణకు గురయ్యాయని తెలిసింది. మరి వీటన్నింటినీ ఏ ఉన్నత అధికారి, ఏ ఉన్నత పాలకుడు కాపాడుతారో వేచి చూడాల్సి ఉంది. మరో కథనంలో అనంత నగరంలో ఎక్కడెక్కడ అత్యంత విలువైన అనంత నగరపాలక స్థలాలు ఆక్రమణకు గురయ్యాయి అన్నది స్పష్టంగా తెలియజేస్తాము.

## దేవీ నవరాత్రి ఉత్సవాలలో పాల్గొన్న జనసేన మహిళా నేత పెండ్యాల శ్రీలత



**అనంతపురం అక్టోబర్ 09 మనన్యూస్:** నగరంలోని అర్బన్ బ్యాంక్ ఆవరణంలో అర్బన్ బ్యాంక్ చైర్మన్ డాక్టర్ జే.ఎల్. మురళీ ఆధ్వర్యంలో జరుగుతున్న దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా 7వ రోజైన బుధవారం సరస్వతి దేవి అలంకరణతో అమ్మవారు దర్శనమిచ్చారు. ఈ పూజకార్యక్రమంలో జనసేన పార్టీ రాయలసీమ రీజినల్ ఉమెన్ కో-ఆర్డినేటర్ శ్రీమతి పెండ్యాల శ్రీలత పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దుర్గామాత ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఆకాక్షించారు. కార్యక్రమంలో జనసేన పార్టీ నగర ప్రధాన కార్యదర్శి రోళ్ల భాస్కర్, వీరమహిళలు, అనంతపురం అర్బన్ బ్యాంక్ డైరెక్టర్లు, తదితరులు పాల్గొన్నారు.

# గుంతలు పడిన రోడ్లకు వెంటనే మరమ్మత్తులు చేయండి

నగర మేయర్ మహమ్మద్ వసీం

**అనంతపురం అక్టోబర్09 మనన్యూస్ప్రతినిధి** : నగరంలోని పలు ప్రాంతాల్లో రోడ్లు గుంతలు పడ్డాయని త్వరితగతిన రోడ్ల మరమ్మతు పనులు ప్రారంభించాలని నగర పాలకసంస్థ మేయర్ మహమ్మద్ వసీం ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. బుధవారం నగరంలోని పలు ప్రాంతాల్లో మేయర్ మహమ్మద్ వసీం, డిప్యూటీ మేయర్లు వాసంతి సాహిత్య,కోగటం విజయ భాస్కర్ రెడ్డి లతో కలసి నగరంలోని టవర్ క్లాక్, ఆర్ట్స్ కాలేజ్,తిలక్ రోడ్డు,ఉమానగర్‌తదితరప్రాంతాల్లోపర్యటించారు.ఇటీవల కురిసిన వర్షాలకు దెబ్బతిన్న రోడ్లను ఆయన పరిశీలించారు. నగరంలోని అన్ని ప్రాంతాల్లో దెబ్బతిన్న రోడ్లలో ప్యాచ్ వర్క్ చేయడానికి వెంటనే అంచనాలు రూపొందించాలన్నారు. త్వరితగతిన పనులు పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు మేయర్ సూచించారు. అదే విధంగా అవసరమైన ప్రాంతాల్లో స్పీడ్ బ్రేకర్లు వేయాలని సూచించారు. మేయర్ వెంట కార్పొరేటర్లు అభూసాహేహ్, కమల్ భూషణ్ ,ఎస్ఈ భాస్కర్ రావు,ఈఈ రాధా కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# తపాలా శాఖ ఆధ్వర్యంలో నేటి నుంచి ఆధార్ శిబిరాలు

**అనంతపురం, అక్టోబర్ 09 మనన్యూస్ :** తపాల వారోత్సవాల సందర్భంగా ఈ నెల 10వ తేదీ నుండి అంత్యోదయ దివస్ ను పురస్కరించుకొని ఆధార్ శిబిరాలు ఏర్పాటు చేస్తున్నట్లు అనంతపురం పోస్టల్ డివిజన్ సూపరింటెండెంట్ గుంపస్వామి ఓ ప్రకటనలో పేర్కొన్నారు. అనంత టౌన్‌షిప్, బాలాజి విల్లాస్, కడవకల్లు గ్రామంలో ఆధార్ శిబిరాలు ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ అవకాశాలు వినియోగించుకోవాలని ఆయన ప్రజలను కోరారు.




# బీకేఎస్‌లో.. మారని రెవెన్యూ

అక్రమార్కులకు వంతపాడుతున్న అధికారులు

తప్పు పని చేస్తున్న సీతమ్మను వెనకేసుకొస్తున్న వైనం

**బుక్కరాయసముద్రం, అక్టోబర్8 మనంన్యూస్ :**

సింగనమల నియోజకవర్గం బుక్కరాయసముద్రంలో చూద్దామని వెతుకుతున్న ఒక్క మంచి రెవెన్యూ అధికారి కూడా కనిపించడం లేదు. ఇది **'మనం'** స్వతహాగా చెబుతున్న మాట కాదు ఎందరో బాధితులు వారికి జరిగిన అన్యాయాన్ని అధికారుల చుట్టూ తిరుగుతూ తిరుగుతూ చెప్పుకుంటున్న బాగోతం. గత ప్రభుత్వంలో జరిగిన అన్యాయమే.. ఇప్పుడు జరుగుతోందని ప్రజలే బాహాటంగా చెబుతున్నారు. కొంత మంది మోచేతి నీళ్లు తాగే పాలకులు వారు చెబుతున్నవి మాత్రమే వింటూ.. నిజానిజాలు తెలుసుకోవడం లేదని తెలుస్తోంది. నిజాయితీగా కథనాలు రాసిన ఓ పాత్రికేయుడు భూమిని అప్పటి వైసీపీ నాయకులు రివోక్‌లో పెట్టించారు. ఇదేమిటి అని అడిగితే రకరకాల కారణాలు చెప్పారు. సరే అని వాళ్ళు చెప్పినవన్నీ తెచ్చి ఇస్తే.. ఇప్పుడున్న తహసిల్దార్, 'నేను వచ్చిన వెంటనే ఏమిటి..




గతంలో 'మనం' దినపత్రికలో వచ్చిన కథనం

నేను ఫోన్ చేస్తాను. అప్పటి వరకు నన్ను విసిగించకండి' అని చాలా కోపంగా చెప్పారు. అ పార్టీ వాళ్ళు అన్యాయం చేశారని, ప్రభుత్వం మారింది కదా అనుకుంటే.. మరి ఇలా జరుగుతోంది. తహసిల్దార్ ఇలా సమాధానం చెప్పడం ఏమిటి.. తహసిల్దార్ ఫోన్ చేస్తానని చెప్పి ఇప్పటికి దాదాపుగా రెండు వారాలు గడుస్తుంది కానీ, ఇప్పటికీ ఫోన్ చేయలేదు. మరి ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా పని చేసే పాత్రికేయుల పరిస్థితి ఇలా ఉంటే.. సామాన్య ప్రజల సంగతి ఏమిటి? అంతే కాదండోయ్ ! డిప్యూటీ సీఎం.. ఓఎస్‌డీ మధుసూదన్‌తో ఒకసారి మాట్లాడండి మేడమ్ అంటే.. సరే నెంబర్ ఇవ్వండి అని నెంబర్ తీసుకుని, కనీసం ఆయనకు ఈ రోజు వరకు ఫోన్ చేయలేదంట ? మరి ప్రభుత్వం జీతం తీసుకుంటున్న ఈ ప్రభుత్వ అధికారిణి ఇంత నిర్లక్షంగా వ్యవహారిస్తుంటే.. ఇది తప్పు అని చెప్పే నాయకుడు ఎవరు ? అధికారులు ఎవరు ? తప్పుని తప్పు అని రాయడమేనా నేను చేసిన తప్పు.. అయ్యా డిప్యూటీ సీఎం, మిమ్మల్ని అభిమానిచ్చి మీరు చెప్పారని కూటమి ప్రభుత్వానికి ఓటు వెయ్యడమేనా మేము చేసిన తప్పు ? ఇలాంటి అధికారులు మీ కూటమి ప్రభుత్వాన్ని గంగలో కల్పడానికి తప్ప, మీ ప్రభుత్వానికి మంచి పేరు తెస్తారనే నమ్మకం ప్రజలకు తగ్గకముందే తగు జాగ్రత్తలు తీసుకుంటే మీ ప్రభుత్వం పరువు నిలబడు తుంది.. లేదంటే మిమ్మల్ని అభిమానించే అభిమానులే మిమ్మల్ని ద్వేషిస్తారు ? వైసీపీ నాయకుల రాక్షసా పాలన నుంచి మంచి పాలనకు వచ్చామా.. లేదంటే ? ఒకసారి అందరూ ఆలోచించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. మరింత సమాచారంతో పాఠకుల ముందుకు మీ **'మనం'** వస్తుందని సవిన యంగా తెలియజేస్తున్నాం.

## ప్రొ.జీవీ రమణకు దసరా పురస్కారం

### అభినందించిన నల్లాని రాజేశ్వరి




**అనంతపురం, అక్టోబర్ 9 మనంన్యూస్ :** శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం సోషియాలజీ విభాగాధిపతి ప్రొఫెసర్ జీవీ రమణకు దసరా పురస్కారం లభించింది. అవని వారధి ఛారిటబుల్ ట్రస్ట్, హైదరాబాద్ వారు సమాజ సేవ చేస్తున్న వారికి దసరా పురస్కారాన్ని ప్రతి ఏటా అందిస్తారు. వివిధ రంగాల్లో చేస్తున్న సేవలకు గాను ఎస్కేయూ ప్రొఫెసర్ జీవీ రమణను ఈ పురస్కారానికి ఎంపిక చేసి అందించారు. కాగా దసరా పురస్కారం అందుకున్న ప్రొఫెసర్‌ను ప్రముఖ కాలమిస్ట్, సామాజికవేత్త, ఎన్ఆర్ఐ ఫౌండేషన్ ఛైర్‌పర్సన్ నల్లాని రాజేశ్వరి ప్రత్యేకంగా అభినందించారు. ఉన్నత విద్య, సాహిత్య, సాంస్కృతిక, సామాజిక సేవారంగాల్లో ప్రొఫెసర్ రమణ స్ఫూర్తిదాయకమైన సేవలందిస్తున్నారని నల్లాని ప్రశంసించారు.

## సరస్వతి అలంకరణలో అమ్మవారు



**అనంతపురం, అక్టోబర్ 9 మనంన్యూస్ :** నగరంలోని ఆర్ట్స్ కళాశాల ప్రాంగణంలో దేవి శరన్నవ రాత్రుల్లో భాగంగా బుధవారం 6వ రోజు అమ్మవారిని సరస్వతి అలంకరణలో దర్శనమిచ్చారు. అమ్మవారికి కళాశాల ప్రిన్సిపల్ ఏసీఆర్ దివాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. కార్యక్ర మంలో ఏఓ డీవీ రమణ, విశ్రాంత ప్రధానాచార్యులు మురళీధర్‌రావు, రంగస్వామి, ఆంగ్ల అధ్యాపకులు లక్ష్మీకాంత్, ఫిజికల్ డైరెక్టర్ జబీవుల్లా, తెలుగు అధ్యాపకులు లక్ష్మీనారాయణ, వెంకటాచలపతి, ప్రభాకర్‌రెడ్డి, చంద్రశేఖరరెడ్డి, పద్మశ్రీ తదితరులు పాల్గొన్నారు.

# 7వ రోజు సరస్వతిదేవీ అలంకరణలో అమ్మవారు

## ముఖ్యఅతిథిగా శాశ్వత లోక్ అదాలత్ జడ్జి శ్రీనివాసరావు

**అనంతపురం, అక్టోబర్ 9 మనంన్యూస్ :** నగరంలోని సుభాష్ రోడ్డులో గల శ్రీకృష్ణదేవరాయ భవన్ ప్రాంగణంలో దేవీ నవరాత్రుల మహోత్సవంలో భాగంగా 7వ రోజు మహా సరస్వతి దేవి రూపంలో అమ్మవారు దర్శనమి చ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా శాశ్వత లోకదాలత్ జడ్జి శ్రీనివాసరావు హాజరై అమ్మవారిని దర్శనం చేసుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేవి నవరాత్రి ఉత్సవాలను అర్బన్ బ్యాంక్ వారు నిర్వహించడం చాలా శుభ పరిణామమన్నారు. వందేళ్ల చరిత్ర గల ఈ అర్బన్ బ్యాంక్ సేవలు అనంత నగర ప్రజలు విస్తృతంగా వినియోగించుకోవాలని, బ్యాంకుకు సంబంధించిన లోన్‌దారులు సకాలంలో లోన్లు చెల్లిస్తేనే బ్యాంకు ఆర్థిక పురోగతి చెందుతుందని, బ్యాంకుకు రావలసిన మొండి బకాయిల కేసులు సత్వరమే పరిష్కార మార్గాలు శాశ్వత లోక్ అదాలత్ ద్వారా జరుగుతాయని, ఈ విషయాన్ని ప్రజలంతా తెలుసుకోవాలని తెలిపారు.




కార్యక్రమానికి చైర్మన్ జెఎల్ మురళీధర్ అధ్యక్షత వహించగా.. దేవి శరన్నవ రాత్రి మహోత్స వేడుకలు సాయంత్రం జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలతో, కూచిపూడి నృత్యాలు ఎంతగానో భక్తులను ఆకట్టుకున్నాయి. పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని అమ్మవారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్లు వెంకటాద్రి, గోల్డ్ బాషా, పాలకవర్గ సభ్యులు రోళ్ల భాస్కర్, మాగిశెట్టి చంద్రశేఖర్, కృష్ణ కుమార్, బావిగడ్డి రమణయ్య, సుంకర రమేష్ బ్యాంక్, సిబ్బంది పాల్గొన్నారు.

## దేవీ నవరాత్రి ఉత్సవాలలో పెండ్యాల శ్రీలత

నగరంలోని స్థానిక సుభాష్ రోడ్డులో అర్బన్ బ్యాంక్ చైర్మన్ డాక్టర్ జెఎల్ మురళి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఏర్పాటు చేసిన దుర్గామాత మండపంలో జనసేన పార్టీ రాయలసీమ రీజినల్ ఉమెన్ కో ఆర్డినేటర్ పెండ్యాల శ్రీలత పాల్గొని ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. దుర్గామాత ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఆకాక్షించారు. కార్యక్రమంలో జనసేన పార్టీ నగర ప్రధాన కార్యదర్శి రోళ్ల భాస్కర్, వీర మహిళలు, అర్బన్ బ్యాంక్ డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ ఆస్పత్రి వద్ద అన్నదానం



**అనంతపురం, అక్టోబర్ 9 మనంన్యూస్ :** నిత్యసురభి చారిటబుల్ ట్రస్ట్ 'పుట్టినిల్లు' ఆశ్రమం ఆధ్వర్యంలో అనంతపురంలోని ప్రభుత్వ ఆసుపత్రి వద్ద పేద ప్రజలకు ట్రస్ట్ చైర్‌పర్సన్ డాక్టర్ నిర్మలమురళి అన్నదానం చేశారు. ట్రస్టు సభ్యులు మళగవేలి లక్ష్మీరెడ్డి పుట్టినరోజును పురస్కరించుకొని ప్రభుత్వ ఆసుపత్రి వద్ద, వారి కుటుంబ సభ్యుల సహకారంతో అన్నప్రసాద కార్యక్రమం ఏర్పాటు చేశామన్నారు. ట్రస్ట్ చైర్‌పర్సన్ డాక్టర్ ఎస్.నిర్మలమురళి మాట్లాడుతూ.. సంపాదించిన సంపదలో కొంత ధనం అవసరంలో ఉన్న వారికి వినియోగించడం గొప్ప విషయమన్నారు. ఆసుపత్రి వద్ద సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన వృద్ధులు, మహిళలు, చిన్న పిల్లల ఆకలి తీర్చటానికి ఇలాంటి అన్నదాన కార్యక్రమాలు ప్రతి ఒక్కరు చేయాలని కోరారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు సౌదామణి, సుబ్రహ్మణ్యం, ఓబుళపతి రవికుమార్, మణిదీప్, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

## మునిసిపల్ కార్మికులకు దుస్తులు పంపిణీ



**అనంతపురం, అక్టోబర్ 9 మనంన్యూస్ :** నగరంలోని 39వ డివిజన్‌లో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆదేశాల మేరకు మునిసిపల్ కార్మికులకు దుస్తులు పంపిణీ చేసినట్లు టీడీపీ నాయకులు చేపల హరి తెలిపారు. దసరా పండుగను మునిసిపల్ కార్మికులు సంతోషంగా గడుపుకోవాలని దుస్తులు పంపిణీ చేసినట్లు చెప్పారు. ప్రతి ఏడాది మాదిరిగానే ఈ ఏడాది కూడా దుస్తులు అందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు బోయ శ్రీనివాసులు, సురేశ్‌బాబు, రామాంజనేయులు, కరీం బాషా, సోమశేఖర్, జమీర్, గుణశేఖర్, ఉమాదేవి పాల్గొన్నారు.



గోరంట్ల అక్టోబర్ 09 మనం న్యూస్ : గోరంట్ల మండలం పాలసముద్రం పంచాయితీ లో హిందూపురం పాలసముద్రం క్రాస్ ప్రధాన రోడ్డు మరమ్మతులు చేయించాలని స్థానిక శాసన సభ్యులు రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ, చేనేత జౌళి శాఖ మంత్రి సవితమ్మ మరియు హిందూపురం పార్లమెంటు ఎంపీ బి.కె.పార్థసారథి ఆదేశాల మేరకు స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు రోడ్డు తాత్కాలిక మరమ్మతులు చేపట్టారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర వాల్మీకి బోయ సాధికారత సమితి స్టేట్ మెంబర్ బెల్లాల చెరువు చంద్ర,క్లస్టర్ ఇంచార్జ్ బి.ఏ. మనోహర్, మూర్తి,గంగాధర్,అంజినప్ప,ఉదయ్,మల్లికార్జున,జయచంద్ర రెడ్డి , ఇర్షాద్,పుర్రె ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

## మల్లాపల్లి చెరువుకు గంగపూజ

- రాష్ట్ర మంత్రి సవితమ్మ భర్త వెంకటేశ్వరరావు



**గోరంట్ల అక్టోబర్ 9 మనం న్యూస్ :** ఇటీవల కురిసిన వర్షాలకు గోరంట్ల మండల పరిధిలోని మల్లాపల్లి చెరువు నిండింది. నిండిన చెరువుకు తూము సమీపంలో గండి పడింది. ఈ విషయాన్ని రాష్ట్ర మంత్రి సవితమ్మకు స్థానిక టిడిపి నాయకులు తెలియజేశారు. ఈ సందర్భంగా బుధవారం గండిని పూడ్చేందుకు జెసిబి సాయంతో రాష్ట్ర బీసీ సంక్షేమం మరియు చేనేత జౌళి శాఖ మంత్రి సవితమ్మ భర్త స్థానిక టిడిపి నాయకులతో కలిసి పనులు ప్రారంభించారు. తదనంతరం చెరువుకు గంగపూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అన్న క్యాంటీన్లను ప్రారంభించిన ఎమ్మెల్యే,ఎంపీ

**కళ్యాణదుర్గం అక్టోబర్ 9 మనంన్యూస్ :** సామాన్య ప్రజల కడుపు నింపేందుకు తెలుగుదేశం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 5 రూపాయలకే నాణ్యమైన భోజనం పెట్టేందుకు అన్న క్యాంటీన్లను ఏర్పాటు చేసింది అందులో భాగంగానే నేడు కళ్యాణదుర్గం పట్టణంలోని బళ్లారి రోడ్డులోని ప్రభుత్వ ఆసుపత్రికి ఎదురుగ నూతనంగా నిర్మించిన అన్న క్యాంటీన్ ను కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు భోజనం చేసే వారి కోసం ఫిల్టర్ వాటర్ ను ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు తన స్వంత నిధులు వెచ్చించి తాగునీటి ప్లాంటును ఏర్పాటు చేసి ప్రారంభించారు. అన్న క్యాంటీన్ ప్రారంభానికి నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు కూటమి నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు పార్టీ నాయకులతో కలిసి అన్న క్యాంటీన్ లో భోజనం వడ్డించి అక్కడే భోజనం చేశారు.









# సమాజ సేవలో పాత్రికేయుల పాత్ర అమోఘం

పాత్రికేయుల సంక్షేమ నిధికి ఐదు లక్షలు ఇవ్వనున్న సందా రాఘవ - పాత్రికేయులు ఐక్యమత్యంతో ముందుకు వెళ్లాలి



**ధర్మవరం అక్టోబర్ 9 మనంన్యూస్ :** సమాజ సేవలో పాత్రికేయుల పాత్ర అమోఘం అని, పాత్రికేయులు ఐక్యమత్యంతో ముందుకు వెళ్లి సమాజ అభివృద్ధికి, ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేయాలని, పాత్రికేయుల సంక్షేమ నిధికి తన వంతుగా ఐదు లక్షల రూపాయలు ఇస్తానని సంధ రాఘవ పేర్కొన్నారు. ఈ సందర్భంగా బుధవారం ధర్మవరం ప్రెస్ క్లబ్ లో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి వారు ముఖ్య అతిథిగా రావడం జరిగింది. ఈ సందర్భం గా సంధ రాఘవ మాట్లాడుతూ విలేకరులందరికీ దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రభుత్వానికి ప్రజలకు వారధులుగా పాత్రికేయులు ఉంటున్నారని, ప్రజలకు సేవ చేయుటలో పాత్రికేయుల పాత్ర మరువురానిదని వారు కొనియాడారు. సమాజ మార్పుకు పాత్రికేయులు గొప్ప పాత్ర వహిస్తూ, ఎనలేని సేవలు చేయడం మరువు రానివని తెలిపారు. పాత్రికేయుల సలహాలు, సూచనలతోనే అభివృద్ధి చెందుతుందని, ప్రజలకు న్యాయం చేయాలన్న, చట్టపరంగా చేయాలన్న పాత్రికేయులే ముఖ్యపాత్ర వహిస్తున్నారని తెలిపారు. ప్రతి పాత్రికేయుడు ఆరోగ్య, విద్యా విషయంలో తగిన జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. ప్రస్తుతమున్న కమిటీ భవిష్యత్తులో మరింత అభివృద్ధి బాటలో నడిపేందుకు పాత్రికేయుల కృషి ఎంతో అవసరమని వారు తెలిపారు. ప్రెస్ క్లబ్ కు కమిటీ మెంబర్లు కూడా పూర్తి దశలో సహకరించినప్పుడే ప్రతి కార్యక్రమం విజయవంతం అవుతుందని తెలిపారు. అదేవిధంగా పాత్రికేయుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ప్రస్తుతం ఉన్న ప్రెస్ క్లబ్ కమిటీ విలేకరుల సంక్షేమ నిధి ఏర్పాటు చేయాలని, ఆ ఏర్పాటుకు తనవంతుగా ఐదు లక్షల రూపాయలు ఇవ్వడం జరుగుతుందని వారు హామీ ఇచ్చారు. ప్రభుత్వాలు మారిన పాత్రికేయుల యొక్క అభివృద్ధి అంతంతమాత్రమేఉందని తెలిపారు. పాత్రికేయుల సమస్యల పరిష్కారానికి తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని వారు హామీ ఇచ్చారు. దసరా పండుగ పురస్కరించుకొని, అదేవిధంగా తన కూతురు సందా శ్రీనిత పుట్టినరోజు సందర్భంగా 43 మందికినిత్యావసరసరుకులను తాను అందజేయడం తనకెంతో సంతోషంగా ఉందని వారు తెలిపారు. భవిష్యత్తులో నా సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని తెలిపారు. తదుపరి ప్రెస్ క్లబ్ వారు సందా రాఘవ, సందా రవి లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జింక పురుషోత్తం,, పూజారి జనార్దన్, చందు, సాయి కే. హరి, పురుషోత్తం గౌడ్, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మోహన, కార్యదర్శి మురళిగౌడ్, కోశాధికారి నాగభూషణ తోపాటు ప్రెస్ క్లబ్ కమిటీ సభ్యులు, సీనియర్, జూనియర్ పాత్రికేయులు పాల్గొన్నారు.



# పలు పంచాయతీల్లో ఈక్రాప్ బుకింగ్ సంబంధించిన రికార్డులు తనిఖీ

- జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్



**గోరంట్ల అక్టోబర్ 9 మనం న్యూస్ :** గోరంట్ల మండల పరిధిలోని పలు పంచాయతీలో జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ బుధవారం ఈ క్రాప్ బుకింగ్ సంబంధించిన పలు రికార్డులను తనిఖీ చేశారు. మండల పరిధిలోని పాల సముద్రం,మల్లాపల్లి,గోరంట్ల,పులేరు, మలసముద్రం, గౌనివారిపల్లి గ్రామ పంచాయతీ లలో జాయింట్ కలెక్టర్ వ్యవసాయ సంచాలకులు జి.యం అల్తాఫ్ అలీ ఖాన్ తో కలసి కొందరు రైతుల పంట పొలాలను సందర్శించి పంట పల సాయన్ని అంచనాలు వేశారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ రైతులు పంటల బీమా సదుపాయం పొందేందుకు ఈ-క్రాప్ నమోదు తప్పని సరి అని,పంట నమోదు చేసుకున్న రైతులు మాత్ర మే బీమా సదుపాయం పొందు తారని,అయితే ఖ రీఫ్ బీమా ప్రీమియం ప్రభు త్వమే చెల్లిస్తుందని, ప్రకృతి వైపరీత్యాలలో మొదటిగా నష్టపోయేది రైతులే అని,వర్షాలు, వరదలు, ఎండలు, వివిధ వాతావరణ పరిస్థితులతో అన్నదాతకు ఆరుగాలం కష్టమేనని,. అయితే రైతన్నల నష్టాన్ని భర్తీ చేసేందుకు ప్రభుత్వాలు బీమా పథకాలను అమలు చేస్తున్నాయని,కేంద్ర ప్రభుత్వం పీఎం ఫసల్ బీమా యోజన పథకాన్ని అమలు చేస్తుండగా, వివిధ రాష్ట్రాలు ఈ పథకానికే సొంత పేర్లు పెట్టుకుని అమలు చేస్తున్నాయని,ఈ పథకంలో రైతులు ఇన్సూరెన్స్ ప్రీమియం చెల్లించాల్సి ఉంటుంది. ఖరీఫ్,రబీ పంటల కోసం, వార్షిక వాణిజ్య పంటల కోసం కొంత శాతం రైతులు చెల్లించాలని,అయితే రైతులపై భారం పడకుండా ఈ ప్రీమియంలను రాష్ట్ర ప్రభుత్వాలు చెల్లిస్తుంటాయని జాయింట్ కలెక్టర్ తెలిపారు..ఈ కార్యక్రమంలో స్థానిక తాసిల్దార్ మారుతి,ఈఈఓ, వీఆర్వోలు, ఆర్ బి కె సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.



# 14 నుంచి 19 వరకు పల్లె పండుగ వారోత్సవాలు

- ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి చేతుల మీదుగా అభివృద్ధి పనులకు భూమి పూజ వారోత్సవాలు

**ఓడి చెరువు,అక్టోబర్09, మనంన్యూస్:** సమగ్ర గ్రామీణ అభివృద్ధే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఈనెల 14 నుంచి 19 వరకు పుట్టపర్తి నియోజకవర్గంలో స్థానిక ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ఆధ్వర్యంలో పల్లె పండుగ వారోత్సవ కార్యక్రమాలు చేపట్టనున్నట్లు ఎమ్మెల్యే కార్యా లయం ఓ ప్రకటన ద్వారా తెలి పారు. ఇందులో భాగంగా పుట్టపర్తి నియోజక వర్గంలో రూ.20 కోట్లతో అన్ని పంచాయితీల్లో చేపట్టనున్న అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ఆధ్వర్యంలో సిసి రోడ్లు, డ్రైనేజీ ,కల్వర్టు నిర్మాణ పనులకు భూమి పూజ చేయనున్నారు . ఎమ్మెల్యేతో పాటు పుట్టపర్తి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరవుతారు. ఈ అభివృద్ధి పనులకు ఉపాధి హామీ పథకం కింద ఈ ఏడాదికి నియోజకవర్గంలో మంజూరైన 20 కోట్ల నిధులతో ఈ పనులు ఆయా పంచాయితీల్లో చేపట్టనున్నారు. కొత్తచెరువు మండలంలో ఈనెల 14న ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ఆధ్వర్యంలో ఉదయం 10 గంటలకు కొత్తచెరువు పంచాయతీలో అభివృద్ధి పనులకు స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులు ,అధికారులతో కలసి భూమి పూజ చేస్తారు . అదే రోజున మండలంలోని లోచర్ల పంచాయతీలో అభివృద్ధి పనులకు భూమి పూజ చేస్తారు. 15న పుట్టపర్తి మండలంకప్పల బండ ,జగరాజుపల్లి, వెంకటగారిపల్లి, పెడబల్లి పంచాయతీల్లో అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే భూమి పూజ చేస్తారు. 16న బుక్క పట్నం మండలంబుక్కపట్నం,బుచ్చయ్య గారి పల్లి సిద్దరాంపురం 17 న నల్లమాడ మండలం,నల్లమాడ పంచాయతీలో అభివృద్ధి పనులకు భూమిపూజచేస్తారు. 18నఓడి చెరువు మండలం ఓడి చెరువు ,సున్నంపల్లి పంచాయతీల్లో 19న ఆమడగూరు మండలం,ఆమడగూరు గుండువారి పల్లి పంచాయతీల్లో ఎమ్మెల్యే చేతుల మీదుగా అభివృద్ధి పనులకు భూమి పూజ చేస్తారు. కావున పుట్టపర్తి నియోజకవర్గం లోని ఆయా మండలాల్లో జరిగే అభివృద్ధి పనులకు స్థానిక ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి చే నిర్వహించే భూమి పూజ కార్యక్రమానికిఅన్నిశాఖల ప్రభుత్వ అధికా రులు , పోలీస్ అధికారులు ,స్థానిక ప్రజాప్రతి నిధులు, స్థానిక టిడిపి,జనసేన,బిజెపినాయకులు కార్యకర్తలు అభిమానులుతదితరులు హాజరు కావాలని కోరారు.



# సూక్ష్మసేద్య పరికరాల కోసం రైతులు రిజిస్ట్రేషన్ చేసుకోవాలి



**సందేహాల నివృత్తికై ఆయా మండలాల మైక్రో ఇరిగేషన్ ఏరియా అధికారులను సంప్రదించాలి – జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్**

**అనంతపురం, అక్టోబర్ 09 మనం న్యూస్ ప్రతినిధి :** జిల్లాలో సూక్ష్మసేద్య పరికరాల కోసం రైతులు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గుంటూరులోని డైరెక్టర్ ఆఫ్ హార్టికల్చర్ వారు 2024-25 ఆర్థిక సంవత్సరానికిగాను ఆంధ్రప్రదేశ్ మైక్రో ఇరిగేషన్ పథకంను జిల్లాలో అమలు చేయడం జరుగుతోందన్నారు. జిల్లాకు 37,500 హెక్టార్లను లక్ష్యంగా నిర్దేశించడం జరిగిందన్నారు. జిల్లాలోని రైతు సేవా కేంద్రాల ద్వారా ఇప్పటివరకు 36,858 మంది రైతులు 52597.85 హెక్టార్లకు సూక్ష్మసేద్య పరికరాల మంజూరుకోసం రిజిస్ట్రేషన్ చేసుకున్నారన్నారు. ఇప్పటివరకు సూక్ష్మసేద్య పరికరాల మంజూరుకోసం 1,021 మంది రైతులు 1,228.52 హెక్టార్ల విస్తీర్ణంలో తమ రైతు వాటాలను డిజిటల్ పేమెంట్స్ రూపంలో చెల్లించారన్నారు. జిల్లాలో 342 మంది రైతులకు 409.63 హెక్టార్ల విస్తీర్ణంలో సూక్ష్మసేద్య పరికరాలను మంజూరు చేయడం జరిగిందన్నారు. రైతులు తమ సందేహాల నివృత్తికై మండలాలలో పనిచేసే క్షేత్రస్థాయి అధికారులైన మైక్రో ఇరిగేషన్ ఏరియా అధికారులను ఫోన్ నంబర్ల ద్వారా సంప్రదించాలని ఆయన సూచించారు.జిల్లాలోని రాయదుర్గం నియోజకవర్గంలోని డి.హిరేహాళ్, బొమ్మన హాళ్, కనేకల్, గుమ్మగట్ట, రాయదుర్గం మండలాలకు సంబంధించి మైక్రో ఇరిగేషన్ ఏరియా ఆఫీసర్ బి. లక్ష్మీనారాయణ (ఫోన్ నంబర్ : 7995010061)ను సందేహాల నివృత్తికై రైతులు సంప్రదించాలన్నారు. ఉరవకొండ నియోజకవర్గంలోని బెలుగుప్ప, కూడేరు, ఉరవకొండ, వజ్రకరూరు, విడపనకల్లు మండలాలకు సంబంధించి ఎంఐఏఓ జె.శ్రీరాములు (ఫోన్ నంబర్ : 7995010078)ను, రాప్తాడు నియోజకవర్గంలోని అనంతపురం రూరల్, రాప్తాడు, ఆత్మకూరు మండలాలకు సంబంధించి ఎంఐఏఓ డి.హరిత (ఫోన్ నంబర్ : 7995010062)ను సంప్రదించాలన్నారు. గుంతకల్లు నియోజక వర్గంలోని గుత్తి, గుంతకల్లు, పామిడి మండలాలకు సంబంధించి ఎంఐఏఓ పి.సుశీలమ్మ (ఫోన్ నంబర్ 7995010063ను సంప్రదించాలన్నారు.తాడిపత్రినియోజకవర్గంలోని పెద్దపప్పూరు, పెద్దవడుగూరు, తాడిపత్రి, యాడికి మండలాలకు సంబంధించి ఎంఐఏఓ వై. విజయభాస్కర్(ఫోన్‌నంబర్ : 81429 91661)ను సంప్రదించాలని సూచించారు. సింగనమల నియోజక వర్గంలోని బుక్కరాయ సముద్రం, గార్లదిన్నె, నార్పల, పుట్లూరు, సింగనమల, యల్లనూరు మండలాలకు సంబంధించి దిలీప్ కుమార్ (ఫోన్ నంబర్ : 6309928357)ను సంప్రదించాలన్నారు. కళ్యాణదుర్గం నియోజకవర్గంలోని బ్రహ్మసముద్రం,కళ్యాణదుర్గం, కంబదూరు, కుందుర్పి, శెట్టూరు మండలాలకు సంబంధించి చిన్నమల్లేష్(ఫోన్‌నంబర్ : 7995010059) ను, అశ్విని (ఫోన్ నంబర్ : 6309928355 )ని సంప్రదించాలని తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు.

# వయోవృద్ధుల పోషణ, సంరక్షణకు చర్యలు తీసుకోవాలి

**జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్**



**అనంతపురం, అక్టోబర్ 09 మనం న్యూస్ ప్రతినిధి :** వయోవృద్ధుల పోషణ, సంరక్షణకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ ఆదేశించారు.అనంతపురంకలెక్టరేట్‌లో బుధవారం ఉదయం విభిన్న ప్రతిభావంతుల, హిజ్రా,వయోవృద్ధుల సంక్షేమ శాఖ, ఆధ్వర్యంలో తల్లిదండ్రుల, వయోవృద్ధుల పోషణ, సంక్షేమ చట్టం-2007 ఆంధ్ర ప్రదేశ్ తల్లిదండ్రుల, వయోవృద్ధుల పోషణ,సంరక్షణ నియమావళి-2011 పోస్టర్, కరపత్రాలను జిల్లా కలెక్టర్ విడుదల చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వయోవృద్ధుల కోసం జాతీయ కార్యాచరణ ప్రణాళికను రూపొందించడం జరిగిందన్నారు.తల్లిదండ్రుల, వయోవృద్ధుల పోషణ, సంక్షేమ చట్టం,నియ మావళిని సమర్థవంతంగా అమలు చేయాలన్నారు. పోషణ, నిర్వహణకు రెవెన్యూ డివిజనల్ అధికారి సబ్ కలెక్టర్ ఆధ్వర్యంలో ట్రిబునల్ ఏర్పాటు చేయాలన్నారు.కలెక్టర్ జిల్లా మెజిస్ట్రేట్ ఆధ్వర్యంలో అప్పిలేట్ ట్రిబునల్ నిర్వహణ జరగాలని, వృద్ధాశ్రమాల ఏర్పాటు- పర్యవేక్షణ, నియంత్రణ ఉండాలన్నారు. సీనియర్ పౌరులకు మెరుగైన వైద్య సదుపాయం కల్పించాలన్నారు. వృద్ధుల జీవనాన్ని, ఆస్తులను సంరక్షించే సముచిత యంత్రాంగాన్ని సంస్థాగతం చేయాలన్నారు. తల్లిదండ్రులు, వృద్ధుల పోషణ,సంక్షేమం కొరకు సముచిత యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలన్నారు. వృద్ధులు దేశానికి మూలస్తంభాలని,వారిని గౌరవిద్దాం,సేవ చేద్దామని కలెక్టర్ పిలుపునిచ్చారు. కరపత్రాలను జిల్లాలోని ఎంపీడీవో, మున్సిపల్ కమిషనర్ కార్యాలయాలకు పంపాలన్నారు.ఈ కరపత్రాలలోని సారాంశాన్ని వయోవృద్ధులకు వెల్ఫేర్ అసిస్టెంట్లు ద్వారా తెలియజేసే విధంగా చూడాలన్నారు. అలాగే వయోవృద్ధుల సహాయం కొరకు హెల్ప్ లైన్ నెంబరు 14567,జిల్లా హెల్ప్ లైన్ నెంబర్ 08554-2323380 ద్వారా వయోవృద్ధుల సమస్యలను తెలియజేయ వచ్చన్నారు. కార్యక్రమంలో వికలాంగుల సంక్షేమ శాఖ ఏడి రసూల్, తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# సరస్వతి దేవి అలంకరణలో దర్శనమిచ్చిన శ్రీ చౌడేశ్వరి అమ్మవారు

**ఘనంగా దసరా నవరాత్రుల ఉత్సవాలు**



**ఆమడుగూరు అక్టోబర్ 9 మనంన్యూస్ :** మండల కేంద్రంలో వెలసిన శ్రీ చౌడేశ్వరి అమ్మవారిఆలయంలోఏడురోజు బుధవారం సరస్వతి దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. దసరా నవరాత్రి ఉత్సవాలు ఆలయ ధర్మకర్త పొట్ట పురుషోత్తమ రెడ్డి , ఆలయ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో ఎంతో భక్తి శ్రద్ధలతో దసరా నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహించారు.భక్తులకు కొంగు బంగారమై విరాజిల్లే శ్రీ చౌడేశ్వరి అమ్మవారిని ప్రత్యేక పూలతో అలంకరించి, అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అమ్మవారికి పట్టు వస్త్రాలతో పాటు,దీపారాధనగావించి భక్తులకు శ్రీ చౌడేశ్వరి అమ్మవారు దర్శనమిచ్చారు. అనంతరంభక్తులకుఆలయకమిటీఆధ్వర్యంలో తీర్థ ప్రసాదులు అందజేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# ఇసుక అక్రమ రవాణాపై నిఘా పెంచాలి : ఆర్డీవో మహేష్



**ధర్మవరం అక్టోబర్ 09 మనంన్యూస్ :** ఇసుక అక్రమ రవాణాపై సంబంధిత అధికారులు నిఘా పెంచాలని ఆర్డీవో మహేష్ ఆదేశించారు. బుధవారం ఆయన తన కార్యాలయంలో రెవెన్యూ డివిజన్లోని వివిధ ప్రభుత్వ శాఖల అధికారులతో అత్యవసర సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో డీఎస్పీ శ్రీనివాస్, ఫైర్ ఆఫీసర్ రాజు, ఇరిగేషన్ అధికారులు,డివిజన్ పరిధిలోని తాసిల్దార్లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆర్డీఓ మహేష్ మాట్లాడుతూ చట్టపరిధిలోనే ఇసుక రవాణా జరగాలన్నారు. అక్రమ ఇసుక రవాణా చేయు వాహనాలపై 24 గంటల పాటు తనిఖీలు చేయాలన్నారు. అక్రమ ఇసుక రవాణా చేస్తున్న వారిని వదలకుండా కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. కేసులు నమోదు చేయాలన్నారు.ప్రభుత్వం ఆదేశాల మేరకే ఇసుక రవాణా జరగాలని ఆయన స్పష్టం చేశారు. అదేవిధంగా క్రాకర్స్, ఫైర్ వర్క్స్ లైసెన్సుల జారీలో కూడా నిబంధనలు పాటించాలన్నారు. బాణసంచా గోడౌన్ లు, దుకాణాలలో ఎటువంటి ప్రమాదాలు సంభవించకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు. అదేవిధంగా రెవెన్యూ డివిజన్ పరిధిలోని ఏడు మండలాల తాసిల్దార్ కార్యాలయాల్లో ప్రజల సమస్యలను ప్రణాళికబద్ధంగా చట్టబద్ధంగా పరిష్కరించే దిశగా అధికారులు తమ విధులు నిర్వర్తించాలన్నారు. కార్యక్రమంలో రెవెన్యూ డివిజన్ పరిధిలోని తాసిల్దార్లు, వివిధ విభాగాల అధికారులు, ఆర్డీవో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండండి

**రాయదుర్గం అక్టోబర్ 9 మనంన్యూస్ :** మండల పరిధిలోని భాగీనాయకన హళ్లి పంచాయతీ రాయంపల్లి గ్రామంలో వైద్య అధికారులు సందర్శించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా గ్రామంలోని పలు వీధులలో ఇంటి దగ్గర ఉన్న నీటి తొట్టె లో నిల్వ ఉన్న నీటిని పారబోసి పారిశుధ్య కార్మికుల తో శుభ్రం చేయించారు.అనంతరం వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రజలకు సూచించినట్టు వారు తెలిపారు. అలాగే ఇళ్లల్లో వాడే కుండీలలోని నీటిని రెండు రోజులకు ఒకసారి మార్చాలని, ప్లాస్టిక్ వంటి వస్తువులను ఇళ్ల పరిసరాలలో ఉంచకుండా ఉండాలని ప్రజలకు లార్వా పై అవగాహన కల్పించారు.అలాగే ఇంటి చుట్టూ మురికి నీటిని నిల్వ ఉంచకుండా చూసుకోవాలి, లేదంటే సీజనల్ వ్యాధులైన డెంగ్యూ మలేరియా టైఫాయిడ్ వంటి రోగాల బారిన పడాల్సి వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్ హెచ్ పి కవిత, హెల్త్ అసిస్టెంట్ ఎర్రిస్వామి, ఏఎన్ఎం సావిత్రి, పంచాయతీ సెక్రెటరీ శోభ, వెల్ఫేర్ అసిస్టెంట్ సుజాత, అంగన్వాడీ కార్యకర్త సుజాత తదితరులు పాల్గొన్నారు.



# ప్రతి మహిళ గర్భందాల్చడం అద్భుతం



**ఓడి చెరువు,అక్టోబర్ 09, మనంన్యూస్:** ప్రతి మహిళ గర్భం దాల్చడం దేవుడిచ్చిన వరమని వైద్యాధికారి భాను ప్రకాష్ పేర్కొన్నారు. స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో బుధవారం ప్రధాన మంత్రి మాతృత్వ అభియాన్ పైగర్భవతులతో ప్రత్యేక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ భాను ప్రకాష్ మాట్లాడుతూ గర్భిణీలు ఆరోగ్య జాగ్రత్తలపై అన్ని మెలకువలు పాటించాలన్నారు. ఆరోగ్య జాగ్రత్తలు పాటించినప్పుడే చక్కటి సంతానం పొందటానికి వీలు అవుతుందన్నారు. గర్భిణీల్లో మొదటి త్రైమాసికంలో గణనీయమైన శారీరక, మానసిక మార్పులు వస్తాయన్నారు. సంపూర్ణ ఆరోగ్యం, ఆహారపు అలవాట్లు, ఆరోగ్య కరమైన జీవనశైలిని అవలంబించడం చాలా కీలకంగా పేర్కొన్నారు. పోషక, ఖనిజ, పిండి పదార్థములు కలిగిన సమతుల్య ఆహారం అనగా ఆహారంలో మాంసకృతులు, గ్రుడ్డు, పాలు, ఆకుకూరల్లో ఐరన్ ధాతువు, పసుపు-ఆకుపచ్చ కూరగాయలు, ప్రకృతి సిద్ద డి విటమిన్ కిరణాల స్వీకరణ మొదలైనవి తీసుకోవడంతో శిశువు ఎదుగుదలలో ఏర్పడే అనిశ్చితులను ఆదిలోనే నివారించవచ్చని సూచించారు. డాక్టర్ కమల్ రోహిత్ మాట్లాడుతూ ప్రమాద సంకేత ఆహార అల వాట్లయిన నూనె, కొవ్వు పదార్థాలు, పచ్చి మాంసం, ధూమపానం, ఆల్కహాల్ మొదలైనవి నివారించుకుంటూ వైద్యులు సూచించే సూచనలు, జాగ్రత్తలు పాటించినప్పుడు ఆరోగ్యకర గర్భధారణ ప్రయాణం సులభంగా, సురక్షితంగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి హాజరైన 51 మంది గర్భవతులలో 11 మంది హైరిస్క్ గా గుర్తించి ఉచిత స్కానింగ్ సిఫారసు, ప్రత్యేక చికిత్సల తోపాటు ఉచిత మందుల పంపిణీ చేశారు. హాజరైన గర్భవతులు, సహయకులకు కదిరి రోటరీ క్లబ్ ప్రతినిధులు నాగేళ్ల రంజిత్, సేగు సాగర్ భోజన వసతి కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది దిల్ షాద్, విజయ కుమారి, అరుణ జ్యోతి, శ్రావణి, సుప్రియ, నాగవేణి , హేమావతి, మద్దిలేటి మనోహర్, శ్రీనివాసులు రెడ్డి, నరేంద్ర, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# పీఎం సూర్య ఘర్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

## జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ



**అనంతపురం, అక్టోబర్ 09 మనం న్యూస్ ప్రతినిధి** : పీఎం సూర్య ఘర్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ సూచించారు. బుధవారం అనంతపురం కలెక్టరేట్లోని జాయింట్ కలెక్టర్ కార్యాలయంలో పీఎం సూర్య ఘర్ పథకం కింద సోలార్ రూఫ్ టాప్ ను నిర్మించుకోండి అనే పోస్టర్లను జాయింట్ కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ పీఎం సూర్య ఘర్ పథకం కింద సోలార్ రూఫ్ టాప్ ను నిర్మించుకోవడం ద్వారా విద్యుత్ బిల్లులను ఆదా చేసుకోవచ్చన్నారు. ఈ పథకం కింద అన్ని జాతీయ బ్యాంకులు 80 శాతం రుణాలను 7శాతం వడ్డీతో అందించడం జరుగుతుందన్నారు. విద్యుత్ బిల్లుల నుంచి ఉపశమనం పొందేందుకు సోలార్ రూఫ్ టాప్ ను నిర్మించుకోవాలని, ఈ విషయంపై వినియోగదారులకు అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో అలెగ్జాండర్, ఏపీఎస్పీడీసీఎల్ డిఈ రామకృష్ణ, ఏఈ మహబూబ్ బాషా, తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరిస్తాం

## మున్సిపల్ కార్పోరేషన్ ఎస్సీ ఎంప్లాయిస్ అసోసియేషన్ నూతన కార్యాలయ ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే దగ్గుపాటి



**అనంతపురం అక్టోబర్ 09 మనం న్యూస్ ప్రతినిధి :** మునిసిపల్ కార్మి కుల సమస్యలు పరిష్కరిస్తామని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ హామీ ఇచ్చారు. బుధవారం ఆయన మున్సిపల్ ఎస్సీ ఎంప్లాయిస్ అసోసియేషన్ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ అనంత నగరాన్ని సుందరంగా తీర్చి దిద్దడానికి తాను కృషి చేస్తానన్నారు. ఇందుకు ప్రతి ఒక్క కార్మి కుడు సహకరించాలని కోరారు. ముఖ్యంగా తాను మునిసిపల్ కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.

# ఘనంగా చందకచర్లలో దసరా ఉత్సవాలు



## – చండియాగంలో గ్రామస్తులు

**మడకశిర,అక్టోబర్ 09,మనంన్యూస్:** మడకశిర మండలం, పంచాయతీ కేంద్రమైన చందకచర్లలో గ్రామస్తులు దసరా ఉత్సవాలను ఘనంగా నిర్వహిం చారు. దీనిలో భాగంగానే నవరాత్రుల్లో గ్రామ దేవత శ్రీగంగమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. బుధవారం చండియాగం నిర్వహించి గ్రామంలోని పలువురు దంపతులు, ప్రస్తుత సర్పంచ్, మాజీ సర్పంచు, దం పతులు పాల్గొని చండి యాగంలో పాల్గొని పూజలు జరిపించారు. శ్రీ గంగమ్మ తల్లిని శ్రీ సరస్వతిదేవి రూపంలో అలంకరణ చేసి మహామంగళ హారతి, తీర్థ ప్రసాదం వినియోగించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులతో పాటు, చుట్టుప్రక్కల గ్రామాల ప్రజలు, భక్తులు పాల్గొన్నారు.



# సదరం స్లాట్ బుకింగ్ సద్వినియోగం చేసుకోండి

## ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ



**సింగనమల అక్టోబర్ 9 మనంన్యూస్ :** సదరం స్లాట్ బుకింగ్ ను సద్వినియొగం చేసుకోవాలని నియోజకవర్గ ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ తెలిపారు. వికలాంగ ధ్రువీకరణ పత్రం పొందేందుకు "సదరం" ఓపెన్ అయిందని తెలిపారు. అక్టోబర్,నవంబర్, డిసెంబర్ నెలలకు గాను దివ్యాంగులకు సదరం స్లాట్ బుకింగ్ ప్రారంభం అయ్యాయి. సదరం సర్టిఫికెట్ ఉంటే ప్రభుత్వ అందించే ఎన్టీఆర్ భరోసా పథకం కింద పింఛన్లు,ఇతర ప్రభుత్వ పథకాలులో రాయితీలు పొందవచ్చని తెలిపారు. ఈ అవకాశాన్ని నియోజకవర్గ పరిధిలోని 6 మండలాల్లోని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని. సమీపంలోని గ్రామ సచివాలయంలో/మీ సేవ కేంద్రాల్లో దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

# ఆమడగూరు కేజీబీవీ పాఠశాలలో కేటగిరి కాళీ ఉద్యోగాల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానం



**అమడగూరు అక్టోబర్ 9 మనంన్యూస్ :** మండల పరిధిలోని గుండు వారిపల్లి సమీపంలో ఉన్న కే.జీ.బీ.వీ కేటగిరి 4 బోధనేతర సిబ్బంది ఉద్యో గాలైన రెండు సహాయ వంటమనిషి పోస్టులకు దర ఖాస్తులుఆహ్వానిస్తున్నట్లుబుధవారం మండల విద్యాధికారి జిలాన్ భాష విలేకరుల సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా ఎంఈఓ జిలాన్ భాష మాట్లాడుతూ ఆమడగూరు కస్తూర్బా పాఠశాలలో ఒప్పంద ప్రాతిపదికన భర్తీ చేయుటకు స్థానిక మహిళా అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరడమైనది. అభ్యర్థుల వయసు 1.07.2024 నాటికి 18 సంవత్సరాల నుండి 42 సంవత్సరాల లోపు వయ స్సు ఉండవలెను. ఎస్సీ, ఎస్టీ,బీసీ, ఈడబ్ల్యూస్ మహిళలకు 47 సంవత్సరాలు ఉండవచ్చునని, దివ్యాంగ మహిళలకు 52 సంవత్సరాలు వయసు ఉండవచ్చునని,ఎక్స్ సర్వీస్ ఉమెన్ అయితే 45 సంవత్సరాల వయసు ఉండవచ్చునని, దరఖాస్తులు 15 వతేది సాయంత్రం నాలుగు గంటల వరకు మండలవిద్యాధికారికార్యాలయంలోసమర్పించగలరనిఆయన తెలిపారు. అర్హులైనఅభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని ఎంఈఓ జిలాన్ భాష కోరారు.

# పొలం పిలుస్తోంది కార్యక్రమం



**సింగనమల అక్టోబర్ 9 మనంన్యూస్ :** సింగనమల మండల కేంద్రం రైతు భవనంలో ఏర్పాటు చేసిన పొలం పిలుస్తోంది కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వ్యవసాయ అధికారులు మరియు జిల్లా మత్స్య శాఖ అధికారి హాజర య్యారు. ఈ కార్యక్రమానికి సింగనమల రైతులకు మరియు గ్రామ ప్రజలకు వ్యవసాయంపై అవగాహన కల్పించారు అనంతరం ఏ ఏ రుతువులలో ఏ పంటలు వేస్తే అధిక లాభాలు వస్తాయో వివరించారు. అనంతరం మత్స్యకా రులకు చేపల పెంపకం గురించి వివరించారు. అనంతరం సింగనమల తెలుగుదేశం పార్టీ కమిటీ అధ్యక్షులు బండి వెంకటనారాయణ ప్రోటోకాల్ ప్రకారం సింగనమల నియోజకవర్గం ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ ఫోటో కానీ ఆమె పేరు కానీ లేకుండా మీరు పొలం పిలుస్తోంది కార్యక్రమం ఎలా నిర్వహిస్తారని తీవ్రంగా అధికారులపై ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం వ్యవసాయ శాఖ అధికారులు మత్స్య శాఖ అధికారులు మరొకసారి ఇలా జరగకుండా ప్రోటోకాల్ ప్రకారం ఎమ్మెల్యే బండారు శ్రావణి ఫోటో వేస్తామని సర్ది చెప్పి సభని ముగించారు. ఈ కార్యక్ర మంలో సింగనమల మండల వ్యవసాయ శాఖ అధికారులు మత్స్యశాఖ అధికారులు గ్రామ ప్రజలు టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయం తమ్మడేపల్లి యూనిట్ ఇంచార్జ్ గుండెపోటుతో మృతి



**మడకశిర, అక్టోబర్ 09,మనంన్యూస్:** అమరాపురం మండలం, పంచా యతీ కేంద్రమైన తమ్మడేపల్లి ప్రకృతి వ్యవసాయం యూనిట్ ఇంచార్జీ రంగనాథ్(46), బుధవారం ఆకస్మాత్తుగా గుండెపోటుతో మృతి చెందినట్లు ప్రకృతి వ్యవసాయం మడకశిర డివిజన్ ఇంచార్జీ రమేష్ తెలిపాడు. ఈ సందర్భంగాఆయన మాట్లాడుతూ బుధవారంఅమరాపురంమండలం,తమ్మడేపల్లిపంచాయతీలోజరిగే పొలం పిలుస్తోంది కార్యక్రమానికితనస్వగ్రామమైనమడకశిర మండలం, గుర్రపుకొండ గ్రామం నుంచి ఉదయం విధులు నిర్వహణకు బయలుదేరడం జరిగింద న్నారు. దురదృష్ట వసాత్ మార్గమధ్యంలో రంగనాథ్ కు ఆకస్మాత్తుగా గుండెపోటుకు గురై అక్కడిక్కడే మరణించినట్లు తెల్సిందినన్నారు. మృతునికి ఒక కుమార్తె, ఒకకుమారుడు సంతానం. కుటుంబ యజమాని ఆకస్మాత్తుగా గుండెపోటుకు గురై మృతి చెందడంతో రంగనాథ్ కుటుంబం అనాథపాలైంది.

# పొలం పిలుస్తోంది రైతులకు ఎంతో ఉపయోగం : ఎఓ మంజునాథ్



**అమరాపురం, అక్టోబర్ 09,మనంన్యూస్:** ప్రభుత్వం ఎంతో ప్రతిష్టత్మకంగా నిర్వహిస్తున్న పొలం పిలుస్తోంది రైతన్నలకు ఎంతోమేలునని మండల వ్యవసా యశాఖ అధికారి మంజునాథ్ తెలిపారు. మండలంలోని తమ్మడేపల్లి గ్రామ పంచాయతీ నందు బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఎఓ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ, అనుబంధ శాఖల అధికారులు, సిబ్బంది కలసి రైతులతో మమేకమై పంటల పొలాలను పరిశీలించి వివిధ పంటల దిగుబడులు, సస్యరక్షణ తదితరవాటిపట్ల అవగాహన పెంచుతూ పలు సూచనలు, సలహాలు నివ్వడం జరిగింద`న్నారు. రైతు సేవా కేంద్రంలో ఏర్పాటు చేసిన పొలం పిలుస్తోంది సమావేశంలో వ్యవసాయ, అనుబంధ శాఖలు అధికారులు మాట్లాడుతూ వారివారి శాఖల యందు జరుగుతున్న సంక్షేమ పథకాలను రైతులకు వివరించారు. ప్రభుత్వం నుంచి రైతులకు రాయితీ పథకాలు తదితర వాటిని సద్వినియోగం చేసుకుని లబ్ది పొందాల్సిందిగా రైతులను ఎఓ కోరారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మంజునాథ్, సెరికల్చర్ అధికారి వేణుగోపాల్ నాయక్, పశుసంవర్ధక శాఖ నుంచి మంజునాథ్, రైతు సేవ కేంద్రాల అధికారులు రమ్య,రాఘవేంద్ర, గ్రామ సర్పంచ్ గిరిజమ్మ సదానంద గౌడ్, టిడిపి నాయకులు జయ రామప్ప, పంచాయతీ కన్వీనర్లు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది గ్రామ రైతులు పాల్గొన్నారు.





# హరేసముద్రం బెగారపల్లి గ్రామాల్లో పొలం పిలుస్తోంది : ఎఓ తిమ్మప్ప

**మడకశిర, అక్టోబర్ 09,మనంన్యూస్:** మడకశిర మండలం, హరే సముద్రం, నగరపంచాయతీ బేగార్లపల్లి గ్రామాల్లో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమాలను నిర్వహించినట్లు మండల వ్యవసాయశాఖ అధికారి వడ్డే తిమ్మప్ప తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ కంది, మొక్కజొన్న,రాగి, పత్తి పంటలను పరిశీలించడంజరిగిందన్నారు. కంది పంట ఆశాజనకంగా ఉందండంతో పూత పిందె బాగావచ్చి అధిక దిగుబడి పొందడానికి ఎకరాకు 13-0-45 ( నీటిలో కరిగే ఎరువు) 1 కేజీ పిచికారి చేసుకోవా లని రైతులకు సూచిం చారు. అలాగే కందిలో శనగపచ్చ పురుగు ఆశించి ఒదని నివారణకు క్వినాల్ ఫాస్ అనే మందు 400 మిల్లీలీటర్లను 200 లీటర్ల నీటిలో కలిపి ఒక ఎకరాకు పిచికారి చేసుకోవాలనితెలిపారు. అనంతరం రైతులతో సమావేశమై వ్యవసాయ, అనుబంధ శాఖల అధికారులు, సిబ్బంది మాట్లాడుతూ వారివారి శాఖల పరిధిలో అందిస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి పట్ల వారు వివరించారు. ఈకార్యక్రమంలోవైస్ ఎంపీపీ నరసింహమూర్తి, సెరికల్చర్ టెక్నికల్ అసిస్టెంట్ వెంకటరామిరెడ్డి, రైతు సేవ కేంద్రం సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.



# డబ్బు తీసుకున్నట్లు నిరూపిస్తే...రాజకీయ సన్యాసం తీసుకుంటా

నా 40 ఏళ్ల రాజకీయ జీవితంలో ఏనాడూ తప్పు చేయలేదు - తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ నరసాపురం ప్రసాద్




**బెలుగుప్ప అక్టోబర్ 9 మనంన్యూస్ :** తాను ఇసుక రవాణా చేస్తున్న వారి నుండి డబ్బులు తీసుకున్నట్లు నిరూపిస్తే రాజకీయ సన్యాసం తీసుకుంటానని, నా 40 ఏళ్ల రాజకీయ జీవితంలో ఎలాంటి తప్పు చేయలేదని తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ నరసపురం ప్రసాద్ పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జిల్లా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు తగ్గపర్తి రాధాకృష్ణ, తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యదర్శి మల్లికార్జున, మాజీ వైస్ ఎంపీపీ తిమ్మప్ప, జిల్లా తెలుగుదేశం పార్టీ నాయకులు పెద్ద తిప్పయ్య, గంగవరం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వీరాంజనేయులు, ఆవులన్న సర్పంచ్ రామ్మోహన్ చౌదరి, మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వెంకటాద్రి పల్లి సునీల్, నక్కలపల్లి వెంకటరమణలతో కలిసి ఈ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ నరసాపురం ప్రసాద్ మాట్లాడుతూ అక్రమ ఇసుక రవాణాపై తాను ఇలాంటి అక్రమాలకు పాల్పడలేదని కొన్ని పత్రిక లు తనపై దుష్ప్రచారం చేశారన్నారు. తాను తప్పు చేసినట్లు నిరూపిస్తే తెలుగుదేశం పార్టీ సభ్యత్వానికి, మండల కన్వీనర్ పదవికే కాకుండా నా జీవితాంతం రాజకీయ సన్యాసం తీసుకుం టానని ఆయన అన్నారు. తాను 1983వసంవత్సరంలోతెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి రాజకీయాలలో కొనసాగుతున్నానని తాను క్రమశిక్షణ కలిగిన నాయకుడిగా ఉన్నానన్నారు. పత్రికా విలే ఖరులు తమ గ్రామానికి వచ్చి ఎంక్వయిరీ చేయాలని ఆయన అన్నారు. ఎవరైనా ఒకరు తన గురించి చెడ్డగా చెప్పిన, అక్రమాలకు పాల్పడినట్లు తెలిపిన తాను రాజకీయ సన్యాసం తీసుకుంటానన్నారు. అదేవిధంగా జిల్లా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు తగ్గపర్తి రాధాకృష్ణ మాట్లాడుతూ తమ మండల కన్వీనర్ నరసాపురం ప్రసాద్ అక్రమాలకు పాల్పడే వ్యక్తి కాదని ఆయన అన్నారు. గత ప్రభుత్వంలో ఎన్నో అక్రమాలు జరిగాయని ఆయన అన్నారు. ప్రపంచంలోనే ప్రసిద్ధిగాంచిన తిరుమల తిరుపతి లడ్డూనే కల్తీ చేసిన ఘనత వైఎస్ఆర్ ప్రభుత్వం దక్కిందని ఆయన అన్నారు. అదేవిధంగా జిల్లా కార్యదర్శి మల్లికార్జున మాట్లాడుతూ ట్రాక్టర్ ఇసుక 1500 నుండి 2000 రూపాయలు పడుతుందని మరి నరసాపురం ప్రసాద్ కు ఒక ట్రాక్టర్ ఇసుక ట్రిప్పుకు3000రూపాయలు ఎలా ఇస్తారని ఆయన అన్నారు. ఎవరో కొందరు గిట్టని వాళ్ళు ప్రచారం చేస్తే కొన్ని పత్రికలు ఇలా రాయడం సబాబు కాదన్నారు. ఆ పత్రికలపై పరువు నష్టం దావా వేసి, న్యాయ పోరాటానికి తాము న్యాయపోరాటం చేస్తామన్నారు. గత ప్రభుత్వం లో వైయస్సార్ పార్టీ నాయకులు ఒక ట్రాక్టర్ ఇసుకను 5000 నుండి 6000 రూపాయలకు అక్రమంగా అమ్మి సొమ్ము చేసుకున్నారన్నారు. తమ తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన తర్వాత ఉచితంగా ఇసుకను సరఫరా చేస్తుందని ఆయన పేర్కొన్నారు. కళ్యాణదుర్గంలో ట్రాక్టర్ ఇసుక 1500 రూపాయలకే ఇస్తున్నారని మరి ప్రసాద్ కు ట్రాక్టర్ కు 3000 రూపాయలు ట్రాక్టర్ యజమానులు ఎందుకు ఇస్తారని ఆయన ప్రశ్నించారు. గత ప్రభుత్వంలో హౌసింగ్, ఉపాధి హామీ పథకం లావంటి ఎన్నో పథకాల్లో ఎంతో అవినీతి జరిగిం దని ఆయన అన్నారు. అదేవిధంగా ఆవులను సర్పంచ్ రామ్మోహన్ చౌదరి మాట్లాడుతూ తమ నాయకులు నీతి నిజాయితీగా ఉంటున్నారని కొన్ని పత్రికలు అక్రమాలకు పాల్పడుతున్నట్లు రాస్తున్నారని ఇలా రాయడం బాధాకరమన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ చౌక ధాన్యపు డిపోల్లో విజిలెన్స్ అధికారులు సోదాలు



**బొమ్మనహాల్ అక్టోబర్ 9 మనంన్యూస్ :** ప్రభుత్వం పేదలకు అందిస్తున్న చౌక బియ్యాన్ని కొంతమంది డీలర్లు సక్రమంగా అందించడం లేదంటూ ప్రజల ఫిర్యాదుల మేరకు బుధవారం అనంతపురం విజిలెన్స్ అధికారులు సోదాలునిర్వహించారు.ఈసందర్భంగామండలపరిధిలోనిగోనేహాల్, శ్రీధరగట్ట గ్రామాలలో ప్రభుత్వం నిరుపేదలకు అందిస్తున్న చౌక బియ్యాన్ని నిత్యవసర సరుకుల పై అనంతపురం విజిలెన్స్ అధికారులు ఏవో వాసు ప్రసాద్, సిఐ, జమీల్ బాషా స్టోర్లను తనిఖీ లు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ నిత్యవసర సరుకులు మిగిలి ఉన్నాయని సరఫరా చేసిన సరుకులు రికార్డుల్లో సక్రమంగానమోదు చేయలేదని అందువల్ల రెండు స్టోర్లను సీజ్ చేసి అందులో ఉన్న సరుకులను రెవెన్యూ అధికారులకు అప్పగిం చినట్లు వారు తెలిపారు. ప్రజా పంపిణీలో నిర్లక్ష్యం వహిస్తే ఎప్పటికైనా చర్యలు తప్పవని వారు తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు తనిఖీలు నిర్వహించి లోపాలను గుర్తించామని డీలర్లు సైతం సహకరించకపోవడంతో చట్టపరమైన చర్యలు తప్పవని వారుసూచించినప్రాయంగాహెచ్చరించినట్లువారుతెలిపారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు డీటీ, శ్యామ్, వీఆర్ ఓ, నరసింహమూర్తి పాల్గొన్నారు.

# శ్రీ సరస్వతిదేవి అలంకరణలో శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి



**మడకశిర, అక్టోబర్ 09,మనంన్యూస్:** మడకశిర పట్టణంలోని ఆర్య వైశ్యుల ఆరాధ్య దైవమైన శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవాలయంలోదసరాఉత్సవాల్లో భాగంగా నవరాత్రుల వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నారు. దీనిలో భాగంగానే బుధవారం అమ్మవారిని శ్రీ సరస్వతిదేవి అలంకరణలో చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహామంగళ హారతి, తీర్థ ప్రసాద వినియోగం గావించారు.దసరా ఉత్సవాల్లో భాగంగా శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారిని రోజు ఒక అలంకరణ చేసి ఆర్యవైశ్య మహిళలు, భక్తులు భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు జరిపిస్తున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఆర్యవైశ్య సంఘం, మహిళా, యువజన సంఘాల నాయకులు, సోదర సోదరీ మణులు పాల్గొన్నారు.

# లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే కఠిన చర్యలు




ఆర్‌డిఓ..వసంత బాబు

**అనంతపురం, అక్టోబర్ 09 మనం న్యూస్ ప్రతినిధి :** లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే కఠిన చర్యలు తప్పవని అనంతపురం రెవెన్యూ డివిజనల్ అధికారి వసంత బాబు హెచ్చరించారు.ఆయన అధ్యక్షతన ఆర్డీవో కార్యాలయంలో బుధవారం గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధిత చట్టంపై డివిజనల్ స్థాయి కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆర్డీవో వసంత బాబు మాట్లాడుతూ గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధిత చట్టం 1994 పై గ్రామస్థాయి సంస్థలు, సమైక్య గ్రూపుల సభ్యులు, క్షేత్రస్థాయిలోని ఆశా కార్యకర్తలు, అంగన్వాడి కార్యకర్తలు, సూపర్వైజర్ల ద్వారా వైద్య ఆరోగ్య శాఖ, ఐసిడిఎస్ అధికారులు అవగాహన కల్పించాలని ఆదేశించారు. ముఖ్యంగా ఆడపిల్ల యొక్క ప్రాముఖ్యతను పెళ్లీడుకొచ్చిన యువతీ యువకులకు, గర్భిణీ స్త్రీలకు, వారి కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించాలన్నారు. స్కాన్ సెంటర్స్ నిర్వహిస్తున్న వైద్యులు లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తున్నట్టు తెలిస్తే పిసిపిఎన్డిటి ఆక్ట్ ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.స్కాన్ సెంటర్ ను సీజ్ చేయడం జరుగుతుందన్నారు. డిఎంహెచ్ఓ కార్యాలయ ప్రోగ్రాం అధికారి డాక్టర్ సుజాత మాట్లాడుతూ హైస్కూళ్ళు,కెజీబీవీలు, ప్రైవేటు, ప్రభుత్వ విద్యాసంస్థలలో గర్భస్థ లింగ నిర్ధారణ నిషేధిత చట్టంపై అవగాహన కార్యక్రమాలు నిరంతరం కొనసాగించాలన్నారు. క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలు, క్షేత్రస్థాయిలో గర్భవతులకు వైద్య సేవలు అందించాలన్నారు. గర్భస్థ లింగ నిర్ధారణ పరీక్షలు నేరమన్నారు.ఆడపిల్ల అయినా మగపిల్లాడు అయినా సమానమే అన్నది అందరూ గమనించాలన్నారు. కార్యక్రమంలో కమిటీ మెంబర్లు మాట్లాడుతూ సోషల్ మీడియాని పూర్తిగా ఉపయోగించుకోవాలన్నారు.బస్సులు, ఆటోల వెనుక గర్భస్థ లింగ నిర్ధారణ పరీక్షలు నేరం వంటి మెసేజ్ పెట్టి చట్టంపై అవగాహన పోస్టర్లు అతికించి తద్వారా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు., గ్రామస్థాయిలో ఉన్న వివిధ అనుబంధ శాఖలు, స్వచ్ఛందసంస్థలవారు అవగాహన కార్యక్రమాలలో పాల్గొనాలని కోరారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు, ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి స్త్రీల వ్యాధి నిపుణులు డా.పద్మావతి, చిన్నపిల్లల వైద్య నిపుణులు డా.రవికుమార్, పోలీస్ శాఖకు చెందిన శ్రీకాంత్, ఆర్డిటి సంస్థ డా. దుర్గేష్, రెడ్స్ సంస్థ భానుజా, డెమో త్యాగరాజు, ఆరోగ్య విద్య బోధన అధికారి గంగాధర్, వేణు, విజయ్, షఫీ, కిరణ్, లీగల్అడ్వైజర్ ఆషారాణి, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ఎస్పీని కలిసిన డిఎస్పి

**పుట్టపర్తి అక్టోబర్ 09 మనంన్యూస్ :** పుట్టపర్తి డీఎస్పీగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన విజయ్ కుమార్ , ఎస్పీ కార్యాలయంలో బుధవారం జిల్లాఎస్పీవి.రత్నని , మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పుట్టపర్తి సబ్ డివిజన్ పరిధిలో అసాంఘిక కార్యకలాపాలు అడ్డుకట్టు వేసే విధంగా చర్యలు చేపట్టాలని ఎస్పీ సూచించారు.పుట్టపర్తికివచ్చేపర్యాటకులను,బాబాభక్తులను దృష్టిలో ఉంచు కొనిశాంతి భద్రతలకు విఘాతం కలగకుండా చర్యలు చేపట్టాలని సూచించారు




# నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్షిప్ పరీక్ష కొరకు దరఖాస్తు చేసుకోండి

- జిల్లా విద్యా శాఖాధికారి మీనాక్షి

**కొత్తచెరువు అక్టోబర్ 09 మనంన్యూస్ :** నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్షిప్ (ఎన్ ఎంఎంఎస్) పరీక్ష కొరకు దరఖాస్తు చేసుకొనుటకు ప్రభుత్వ పరీక్షల కార్యాలయ వెబ్సైట్ www.bse.ap.gov.in నందు అందుబాటులో ఉంచడం జరిగిందని జిల్లా విద్యాశాఖ అధికారి మీనాక్షి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పరీక్షల కు నమోదు చేసుకునేందుకు చివరి తేదీ 15 అక్టోబర్ 2024 వరకు పొడిగించడం జరిగిందని ఆమె తెలిపారు. ప్రింటెడ్ నామినల్ రోల్, ఒరిజినల్ ఎస్బిఐ కలెక్ట రసీదును సంబంధిత జిల్లా విద్యాశాఖ అధికారి వారి కార్యాలయములో సమర్పించుటకు చివరి తేదీ 17 అక్టోబర్ 20 24 ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ మునిసిపల్, ఎయిడెడ్, మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో మరియు వసతి సౌకర్యం లేని ఆంధ్ర ప్రదేశ్ ఆదర్శ పాఠశాలలో 8వ తరగతి చదువుతూ కుటుంబ సంవత్సరాలదాయం రూ.3.5 లక్షల లోపు ఉన్న విద్యార్థులందరూ ఈ పరీక్ష రాయుటకు అర్హులని ఆమె తెలిపారు. ఈ పరీక్షకు నమోదు చేసే సమయంలో విద్యార్థి ఆధార్ కార్డులో ఉన్న విధంగానే విద్యార్థి పేరు నమోదు చేయవలెనని ఆమె తెలిపారు. దరఖాస్తు చేసుకునేందుకు ఎటువంటి ధ్రువ పత్రాలు అవసరం లేదని కానీ పరీక్ష వ్రాసే సమయానికి రూ.100/ ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు రూ.50/ పూర్తి వివరాలకు ప్రభుత్వ పరీక్షల సంచాలకుల కార్యాలయపు వెబ్సైటు www.bse.ap.gov.in నందు గాని లేదా సంబంధిత జిల్లా శాఖ వారి కార్యాలయంలో గాని తెలుసుకోవలసినదిగా శ్రీ సత్య సాయి జిల్లా డీఈఓ మీనాక్షి ఒక ప్రకటనలో తెలిపారు.

# అర్బన్‌లో ప్లానింగ్ అక్రమాలు..!



నగరంలోని 4,5 రోడ్స్ జార్జ్ పేట్ స్ట్రీముడ్ లేఔట్ 60అడుగులు..అలాంటి రోడ్స్ 20 అడుగులుగా ఆక్రమణలతో

- 100 రోజుల్లో 100కు పైగా అనధికారికం
- అంతా మనీ మాయ నో యాక్షన్
- ప్రభుత్వ ఖజానాకు రూ, కోట్లలో గండి
- దృష్టి సారించని స్థానిక ఎమ్మెల్యే,ఎంపీలు
- చర్యలకు వెళ్లకుండా ప్లానింగ్ అధికారులను పాలకుల కట్టడి
- పాలకుల పాపాన్ని హరించే శాంతి యాగంలో ఏసీబి, విజిలెన్స్



కోవూరు నగర్ లో ప్రధాన రోడ్డును ఆక్రమిస్తూ అనధికారికంగా ఏర్పాటు చేస్తున్న భారీ కమర్షియల్ నిర్మాణం. ఈ భవంతి యాజమాని టిడిపి మోహన్ కుమార్, వైసిపి చింతకుంట మధు పేర్లను వాడుకుంటున్నాడు.

**అనంతపురం లీగల్,అక్టోబర్ 9 మనంన్యూస్ :** తిక్కోడి పెళ్లి తిన్నోడు బుద్ధిమంతుడు అన్నట్లుగా తయారైంది అనంతపురం నగరపాలక సంస్థలోని ప్లానింగ్ విభాగం పరిస్థితి. నగరంలో విచ్చల విడిగా ఎలాంటి అనుమతులు లేకుండా కనీసం వి ఎల్ టి కూడా చెల్లించకుండా రోడ్లను ఆక్రమించి మరి నిర్మా ణాలు చేపడుతున్నారు. ఇంత జరు గుతున్న గడిచిన వంద రోజుల్లోనే 100కు పైగా నిర్మాణాలు యదేచ్ఛగా కొనసాగు తున్న పట్టించు కునే వారే కరువయ్యారు. పలుచోట్ల స్థానిక పాలకుల అడ్డగింపులు కారణంగా చర్యలు తీసుకోలేని పరిస్థితిలో ప్లానింగ్ అధికారులు ఉన్నారనీ తెలుస్తోంది. అయితే అంతా తెలుసు కున్న ఏసీబీ, విజిలెన్స్ అధికారులు మాత్రం



నగర పాలక నుండి ఎలాంటి అనుమతి లేకుండా మన రాంనగర్ నీరు ప్రగతి వనం ఎదురుగా ఓ భారీ భవంతి నిర్మాణం ఎలా

పాలకుల పాపాన్ని హరించే శాంతియా గంలో లీనమయ్యారని సమాచారం. ఈ అనధికారిక కట్టడాల్లో పలుచోట్ల స్థానిక ఎమ్మెల్యే, ఎంపీ పేర్లను కూడా వాడుకుంటున్నారు. వారికి సైతం మామూళ్లు ఇవ్వాలని పలు భవన యాజమానుల వద్ద కొందరు వసూళ్ల పర్వం ప్రారంభించారని తెలిసింది. మచ్చుకు అనంత నగర నడిబొడ్డున నిర్మితమవుతున్న అనధికారిక భవనాలు కొన్నిం టిని పరిశీలిస్తే... అనంత నగరంలోని కొవ్వూర్ నగర్, నీలం సంజీవరెడ్డి బిల్డింగ్ రోడ్డు, రవీ పెట్రోల్ బంక్ పక్కన ప్రభుత్వ నియమ నిబంధన లకు విరుద్ధంగా ఖజానాకు భారీగా గండి కొట్టేలా ఆ ప్రాంతం అంతా విచ్చలవిడిగా నిర్మాణాలు వెలిశాయి. మరికొన్ని నిర్మితమవుతూనే ఉన్నాయి. వాటి నుండి ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయం మాత్రం రావడం లేదు. కనీసం వి ఎల్ టి కూడా కట్టకుండా అనధికారికంగా ఏర్పాటైన షాపింగ్ కాంప్లెక్స్ లను స్థానిక ముఖ్య ప్రజా ప్రతినిధుల చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేయడంతో అవినీతి ఆరోపణలకు మరింత ఊతమిస్తుంది. ప్లానింగ్ అధికారులను మీడియా సోదరులు అక్రమ కట్టడాలకు సంబంధించిన ఏ సమాచారం అడిగిన పాలకుల దెబ్బకు వారు సైతం భయ పడుతున్నట్లు తెలిసింది. వాస్తవానికి నగరపాలక ప్లానింగ్ విభాగంలో ముగ్గురు నిజాయితీ అధికారిణిలు పనిచేస్తున్నారు. గతంతో పోలిస్తే సిబ్బంది కూడా మోస్తారు గానే ఉన్నారు. ఏసిపి అండ్ డిసిపి శ్రీనివాసులతోపాటు ఒక టిపిఓ, ఒక టి పి ఎస్, ఒక టిపిబివో ఉన్నారు. వారంతా కూడా మహిళలే. అందులోనూ ఆ శాఖపై మంచి పట్టు ఉన్నవారే. వీరు అక్రమ నిర్మాణదా రులపై చర్యలు తీసుకుందామని ప్రయత్ని స్తున్నప్పటికీ స్థానికంగా ఉండే కొందరు కార్పొరేటర్లు అడ్డుపడు తున్నారని అంటున్నారు. ఏది ఏమైనా స్థానికంగా ఉన్న ఎమ్మెల్యే, ఎంపీలు మౌనం వీడి ఈ ప్లానింగ్ ద్వారా ప్రభుత్వానికి ఆదాయం వచ్చేలా ప్లానింగ్ అధికారులు చర్యలు తీసుకునేలా చేయాలని పలువురు కోరుతున్నారు




నడిమి వంక ప్రధాన రోడ్డులో అనధికారికంగా కమర్షియల్ నిర్మాణాలు ఎలా



ఈ కనిపిస్తున్న అనధికారిక భవంతి జిల్లా పట్టు పరిశ్రమ శాఖ ప్రధాన గేటు వద్దనే జేఎన్టీయూ కీ పోయే రోడ్డును ఆక్రమించి మరి నిర్మాణాలు... ఇందులో స్థానిక కార్పొరేటర్ సంపంగి రామాంజ నేయులుకు తెలిసే, ఆయన సహకారంతోనే కడుతున్నామని బాహటం గానే భవన యాజమాని చెబుతున్నారు.

## పుట్టపర్తి నియోజకవర్గంలో ఈ నెల 14 నుంచి 19 వరకు పల్లె పండుగ వారోత్సవాలు

– ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి చేతుల మీదుగా అభివృద్ధి పనులకు భూమి పూజ వారోత్సవాలు

**పుట్టపర్తి అక్టోబర్ 09 మనంన్యూస్ :** సమగ్ర గ్రామీణ అభివృద్దే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఈనెల 14 నుంచి 19 వరకు పుట్టపర్తి నియోజకవర్గంలో స్థానిక ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి ఆధ్వర్యంలో పల్లె పండుగ వారోత్సవ కార్యక్రమాలు చేపట్టనున్నారు.అందులో భాగంగా పుట్టపర్తి నియోజకవర్గంలో రూ.20 కోట్లతో అన్ని పంచాయతీల్లో అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ఆధ్వర్యంలో సిసి రోడ్లు, డ్రైనేజీ ,కల్వర్టు నిర్మాణ పనులకు భూమిపూజచేయనున్నారు. ఎమ్మెల్యేతో పాటు పుట్టపర్తి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరవుతారు. ఈఅభివృద్ధిపనులను ఉపాధి హామీ పథకం కింద ఈ ఏడాదికి నియోజకవర్గంలో మంజూరైన 20 కోట్ల నిధులతో ఈ పనులు ఆయా పంచాయతీల్లో చేపట్టనున్నారు. ముందుగా కొత్తచెరువు మండలంలో ఈనెల 14న ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ఆధ్వర్యంలో ఉదయం 10 గంటలకు కొత్తచెరువు పంచాయతీలో అభివృద్ధి పనులకు స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులు ,అధికారులతో కలసి భూమి పూజ చేస్తారు . అదే రోజున మండలంలోని లోచర్ల పంచాయతీలో అభివృద్ధి పనుల కుభూమిపూజచేస్తారు.–14నకొత్తచెరువు మండలంలోని పంచాయతీలు కొత్త చెరువు, లోచర్ల, 15 న పుట్టపర్తి మండలంకప్పల బండ ,జగరాజుపల్లి, వెంకటగారిపల్లి, పెడబల్లి పంచాయతీల్లో అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే భూమి పూజ చేస్తారు.16న బుక్క పట్నం మండలంబుక్కపట్నం బుచ్చయ్య గారి పల్లి సిద్దరాంపురం,17న నల్లమాడ మండలం నల్లమాడ పంచాయతీలో అభివృద్ధి పనులకు భూమి పూజ చేస్తారు.18 న ఓడి చెరువు మండలం..ఓడి చెరువు ,సున్నంపల్లి పంచాయతీల్లో ,19న ,ఆమడగూరు మండలం ఆమడగూరు గుండువారిపల్లి పంచాయతీల్లో ఎమ్మెల్యే చేతుల మీదుగా అభివృద్ధి పనులకు భూమిపూజ చేస్తారు.కావున పుట్టపర్తి నియోజకవర్గం లోని ఆయా మండలాల్లో జరిగేఅభివృద్ధిపనులకుస్థానికఎమ్మెల్యేపల్లెసింధూరరెడ్డిచేభూమి పూజకార్యక్ర మానికిపైనప్రకటించినతేదీల్లోహాజరవుతారు. ఆయా మండలాల స్థానిక ప్రింట్ ఎలక్ట్రానిక్ప్రతినిధులు,అన్ని శాఖల ప్రభుత్వ అధికారులు , పోలీస్ అధికారులు ,స్థానిక ప్రజాప్రతినిధులు, స్థానిక టిడిపి ,జనసేన, బిజెపి నాయకులు కార్య కర్తలు అభిమానులు తదితరులు హాజరు కావాలని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ఆదేశాల మేరకు పీఆర్వో సంతోష్ రెడ్డి తెలిపారు.

## అంగరంగ వైభవంగా దసరా శరన్నవరాత్రి వేడుకలు



**ధర్మవరం అక్టోబర్ 9 మనంన్యూస్ :** పట్టణంలోని బ్రాహ్మణ వీధిలో గల శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయంలో శరణ్య రాత్రుల మహోత్సవ వేడుకలు ఈవో వెంకటేశులు, భక్తాదులు, అర్చకులు నడుమ అంగరంగ వైభవంగా నిర్వహించారు. అమ్మవారు ఏడవ రోజున వరాహ నరసింహస్వామి అలంక రణలో భక్తాదులకు దర్శనమిచ్చారు. శాశ్వత వంశపారంపర్య ఉభయ దాతలు జగ్గా వంశీయులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తాదులు పాల్గొన్నారు. పట్టణంలోని దుర్గమ్మ తల్లి ఆలయంలో దసరా శరన్న వరాత్రుల మహోత్సవ వేడుకలు ఆలయ ఈవో వెంకటేశులు, భక్తాదులు నడుమ అంగరంగ వైభవంగా జరిగాయి. ఏడవ రోజున అమ్మవారు సరస్వతి దేవి అలంకరణలో దర్శనమిచ్చారు.పట్టణములోని శ్రీనివాస నగర్ (గుడ్డి బావి వీధిలో) గల శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి ఆలయములో ఆలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో శరన్నవరాత్రి ఉత్సవ వేడుకలో ఏడవ రోజు రామా అవతార అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ చెన్నం శెట్టి జగదీశ్వర ప్రసాద్, చెన్నం శెట్టి రమేష్ కుమార్, జింక రాజేంద్రప్రసాద్, చెన్నం శెట్టి శ్రీనివాసులు, అర్చకులు రాజేష్ ఆచార్యులు, శ్రీవారి సేవకులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వంతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యం

ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ



**నార్పల అక్టోబర్ 9 మనంన్యూస్ :** మండల పరిధిలోని పల్లె పండుగ కార్యక్రమాల్లో భాగంగా కూతలేరు వంక ఎస్సీ కాలనీ మరియు సుల్తాన్ పేటా ఇందిరమ్మ కాలనీ యందు 36.75 లక్షల రూపాయల తో నిర్మించే సిసి రోడ్ల కొరకు నియోజవర్గ ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ శిలాఫలకము ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రావణి శ్రీ మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని పేర్కొన్నారు. గత ప్రభుత్వం గ్రామపంచాయతీలను నిర్వీర్యం చేస్తే, కూటమి ప్రభుత్వం పంచాయతీలను బలోపేతం చేస్తూ, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేయడం చాలా సంతోషమని పేర్కొన్నారు.

## పల్లెపండుగా పంచాయతీ వారోత్సవాలను జయప్రదం చేయండి

– జనసైనికుడు వెంకటేష్ గుప్తా



**మడకశిర, అక్టోబర్09,మనంన్యూస్:** జనసేన పార్టీ వ్యవస్థాపక అధ్య క్షులు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కె. పవన్ కళ్యాణ్ ఆదేశాలమేరకు ఇదే నెల 14నుంచి 20వరకు తలపెట్టిన పల్లె పండుగ పంచాయతీ వారోత్సవాలను జయప్రదం చేయాల్సిందిగా మడకశిర చిరు, పవన్‌ల అభిమాన సంఘం అధ్య క్షుడు, జనసైనికుడు వెంకటేష్ గుప్తా తెలిపారు. బుధవారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ గ్రామాలలో నివాసం ఉంటున్న కుటుంబాలకు ఏడాదిలో వందరోజులు వేతన ఉపాధి కల్పించడం.సుస్థిర ఆస్తులు ఏర్పాటు చేసి జీవనోపాదులు మెరుగు పర్చడం ముఖ్య ఉద్దేశమన్నారు. పల్లెపండుగ కార్యక్రమాల్లో రూ 4,500కోట్లు,నిధులతో చేపట్టబోతున్న 30 వేల పనులు. ఈ వంద రోజుల్లో ఉపాధి హామీకూలీలకు 466–13లక్షల పనిదినాలను కల్పించడం జరిగిన విషయం తెల్సిందేనన్నారు.1–07 లక్షల కుటుంబాలకు 100రోజులు పని దినాలను పూర్తిగా దక్కాయన్నారు. కావున వీటిని ప్రజలకు స్పష్టంగా వివరిస్తూ ప్రజలను చైతన్యపర్చడమే పల్లె పండుగ పంచాయతీ వారోత్సవాలు ముఖ్య ఉద్దేశమన్నారు. కావున టిడిపి, బిజెపి, జనసేన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొని వారోత్సవాలను విజయవంతం చేయాల్సిందిగా వెంకటేష్ గుప్తా కోరారు.

# బాల్య వివాహాలు నివారిద్దాం : బాలికల భవిష్యత్తుకు బాటలు వేద్దాం




## ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు

**కళ్యాణదుర్గం అక్టోబర్ 9 మనంన్యూస్ :** కళ్యాణదుర్గం ఆర్డీఓ కార్యాలయంలో మహిళా స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బాల్య వివాహాల నివారణ కమిటీలపై అవగాహన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు హాజరయ్యారు. ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు మాట్లాడుతూ బాల్య వివాహల నివారణ కోసం మా కార్యకర్తలకు కూడా అవగాహన కల్పిస్తాం బాల్య వివాహలు నివారించాలంటే ఇక్కడ మరింత మెరుగైన విద్యా అవకాశాలు వారికి తగిన హాస్టల్ సౌకర్యాలు కల్పిస్తే చాలా వరకు బాల్య వివాహాలు నివారించవచ్చు బాలికలకు మెరుగైన వసతులు కల్పించి వారికి తగిన విద్యా అవకాశాలు కల్పించి బాలికల భవిష్యత్తుకు బాటలు వేయాలన్నారు అందుకు మన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కూడా బాలికల విద్య కోసం ప్రత్యేకంగా చర్యలు తీసుకుంటున్నారు కళ్యాణదుర్గం ప్రాంతంలో మెరుగైన విద్య హాస్టల్ సౌకర్యాలు కల్పన చదువుకున్న యువతుల కోసం ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు తెలిపారు

# ఇంకెప్పుడు వస్తాయి ఈ ఉచిత ఇసుక విధి విధానాలు....?

## అక్రమ రవాణా దళారులను ఆపేదేవ్వరు? అధికారుల తీరు మారెదేన్నడు?

**పామిడి అక్టోబర్ 09 మనంన్యూస్:** స్థానిక మండల పరిధిలోని పెన్నా నది నుండి ఇష్టం వచ్చినట్టు అక్రమంగా ఇసుకను తరలిస్తున్న నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్న అధికారులు ఇసుక ఉచితం.అంటూ పెద్ద ఎత్తున ప్రచారం చేస్తున్నారు. కానీ.ఎక్కడ ఉచి తంగా ఇస్తున్నారు అని ? ఎవరికి ఇస్తున్నారు? ఎప్పుడు ఇస్తున్నారు? ఎవరైనా చెప్పగలరా.? ఈ విషయాన్ని ఎవరిని అడిగినా చెప్పలేరు.! ఎందుకంటే ఎక్కడా ఉచితంగా ఇసుక ఇవ్వడం లేదని మండల ప్రజలు, భవన నిర్మాణదారులు వాపోతున్నారు. తాము అధికారంలోకి వస్తే ప్రజలందరికీ ఉచితంగా ఇసుకను ఇస్తామని కూటమి నాయకులు ప్రగ ల్భాలు పలికారు. అయితే ఉచిత ఇసుక అనేది అబద్ధమని కానీ 100 రోజుల పరిపాలన ఐతే ముగించారు కానీ ఎక్కడా ఎవ్వరూ ఉచితంగా ఇసుకను ఇవ్వలేరు అని తేలిపోయింది. స్థానిక ప్రాంతాలలో ఉన్న ఇసుకను ఇష్టం వచ్చినట్టు రీతిలో ఎవరికి వారు అధికార బలంతో అమ్ముకుం టున్నారు . కనీసం ప్రభుత్వానికి చెడ్డ పేరు తెచ్చే అలాంటి వారిని పక్కన పెట్టి ఉచిత ఇసుక నియమ నిబంధనలతో కట్టుదిట్టం చేసి, మండల, డివిజన్ పరిధిల్లో ఇసుక రిచ్లు ఏర్పాటుచేయ్యాలి అని ,ప్రభుత్వానికి అధికారులకు భవన నిర్మాణ కార్మికులు విన్నవించు కుంటు న్నారు,ప్రభుత్వ నిర్ణయాలకు విస్తుపో తున్నారు.ఉచితంగా ఇసుక ఇస్తామని ఊరించి టన్నులు లెక్కన కిలోమీటర్లకు డబ్బులు కట్టాలనడంతో మోసపోయామని, పేపర్లలోఇసుకఉచిత మంటూ ప్రకటించారని, తీరా చూస్తే కొండను తవ్వి ఎలుకను పట్టినంత పనయ్యిందని ప్రజలు ఇళ్ల నిర్మాణదారులు చర్చించుకుంటున్నారు. అక్రమర్కుల చేతిలో చేసేది ఏమి లేక..నోరు మూసుకొని కొనాల్సిందేనని ఆవేదన వ్యక్తం చేస్తు న్నారు. ప్రభుత్వం మండల పరిధిల్లో రిచులు అధికారులు ప్రోద్భలంతో ఏర్పాటు చేస్తే వినియోగ దారులకు సులువు అవుతుంది అని అలాగే అక్రమార్జన ద్యేయంగా చేస్తున్న వ్యక్తులను విడనాడాలని స్థానికులు కోరుతున్నారు.

# వెంకటేష్ మృతదేహానికి నివాళులు

## హిందూపురం పార్లమెంటు ఎంపి బి కే పార్థసారథి



**గోరంట్ల అక్టోబర్ 09 మనంన్యూస్ :** గోరంట్ల పట్టణ మాజీ వార్డ్ మెంబర్ నార్సింపల్లి పసుపులేటి శ్రీనివాసులు తండ్రి వెంకటేష్ అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకొన్న హిందూపురం పార్లమెంటు ఎంపి బి కే పార్థసారథి మాజీ వార్డ్ మెంబర్ శ్రీనివాసులు ఇంటికి వెళ్లి వెంకటేష్ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.



**గోరంట్ల అక్టోబర్ 09 మనంన్యూస్ :** గోరంట్ల పట్టణ మాజీ వార్డ్ మెంబర్ నార్సింపల్లి పసుపులేటి శ్రీనివాసులు తండ్రి వెంకటేష్ అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకొన్న రాష్ట్ర బీసీ సంక్షేమ మరియు చేనేత జౌళి శాఖామంత్రి ఎస్ సవితమ్మ భర్త వెంకటేశ్వర రావు మాజీ వార్డ్ మెంబర్ శ్రీనివాసులు ఇంటికి వెళ్లి మృతి చెందిన వెంకటేష్ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.



# ప్రజలందరి సహకారంతోనే గ్రామపంచాయితీల అభివృద్ధి కొనసాగుతుంది




## ఎంపీడీవో నిర్మల కుమారి

**సింగనమల అక్టోబర్ 9 మనంన్యూస్ :** ప్రజలందరి సహకారంతోనే గ్రామ పంచా యితీల అభివృద్ధి కొనసా గుతుందని ఎంపీడీవో నిర్మల కుమారి తెలిపారు. బుధ వారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం నందు ఉప సర్పంచులు వార్డు మెంబర్లకు రెండు రోజుల శిక్షణ కార్యక్రమం ఆమె ప్రారంభించారు ఈ సందర్భంగా ఎంపీడీవో నిర్మల కుమారి మాట్లాడుతూ గ్రామపంచాయితీలలో మౌలిక వసతులు ఏర్పాటు. వనరులు. ఆదాయం. నిధుల లభ్యత. గ్రామ ప్రజల ప్రాధాన్యత ప్రకారం నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంటుంది అన్నారు. ముఖ్యంగా గ్రామాలలో పారిశుద్ధ్యం. త్రాగునీరు. వీధిలైట్లు ఏర్పాటుకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలి అన్నారు . ఈ కార్యక్రమంలో ఈవోఆర్ డి. వెంకట లక్ష్మమ్మ. ఉపసర్పంచులు. వార్డు మెంబర్లు పాల్గొన్నారు.

# అక్రమ ఇసుక తరలిస్తున్న టిప్పర్లను పట్టుకున్న సీఐ కౌలుట్లయ్య

**శింగనమల అక్టోబర్ 9 మనంన్యూస్ :** శింగనమల మండల పరిధిలోని అక్రమ ఇసుక రవాణా కొనసాగుతోంది.మండలంలోని నాయనపల్లి క్రాస్ నుంచి అనంతపురంనకు అక్రమంగా తరలి వెళుతున్న రెండు అక్రమ ఇసుక టిప్పర్లును అదుపులోకి తీసుకున్నట్లు శింగనమల సీఐ కౌలుట్లయ్య తెలియజేశారు.అక్రమ ఇసుక రవాణా అవుతున్నట్లు సమాచారం రావడంతో రెండు టిప్పర్లలో ఇసుక తరలిపోతుండగా టిప్పర్లను అదుపులోకి తీసుకొని, పోలీస్‌స్టేషన్‌కు తరలించినట్లు శింగనమల సీఐ కౌలుట్లయ్య తెలియజేశారు.




# రాప్తాడులో ఇంద్ర శేఖర్ పుట్టినరోజు వేడుకలు



**రాప్తాడు, అక్టోబర్ 9, మనంన్యూస్:** రాప్తాడు మండలం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు ఇంద్ర శేఖర్ పుట్టిన రోజు వేడుకలు రాప్తాడు తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. తెదేపా మండల ఇంచార్జ్ ధర్మవరపు మురళి హాజరై మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ నాయకులు అందరూ గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలందరికీ అందుబాటులో ఉండి సమస్యలు ఎదురైనప్పుడు పరిష్కరించి న్యాయం చేయాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో పుట్టినరోజు వేడుకలలో మిఠాయిలు పంపిణీ చేశారు. తెదేపా నాయకులు కన్వీనర్ కొండప్ప, జయరాముడు, గోని పట్ల శ్రీనివాసులు, గంగలకుంట కృష్ణయ్య, సీనా, రాప్తాడు సర్పంచు తిరుపాలు, ఎంపీటీసీ సభ్యుడు జాఫర్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కుణే రామలింగేశ్వరున్ని దర్శించుకున్న ఎమ్మెల్యే అమిలినేని, ఎంపీ అంబికా

## కల్యాణమంటపం పూర్తికి నిధులు మంజూరు చేయిస్తాం : ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు, ఎంపీ అంబికా

**శెట్టూరు అక్టోబర్ 09 మనంన్యూస్ :** శెట్టూరు మం డలంయాటకల్లు గ్రామంలోనిఅత్యంతవిశిష్టతకలిగిన శ్రీ కుణే రామ లింగేశ్వర స్వామివారిని దర్శించుకున్న ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు , ఎంపీ అంబికా లక్ష్మీ నారాయణ దర్శనం అనంతరం ఏడు శౌరీల అన్న దమ్ములు ఎమ్మెల్యే, ఎంపీలను ఘనంగా సత్కరించారు.. అక్కడే నూతనంగా నిర్మిస్తున్న కల్యాణ మంటపాన్ని పరిశీలించి పూర్తి అయ్యేందుకు అవసరమైన నిధులను ఎంపీ లాడ్స్ నుంచి మంజూరు చేయించి మండలంలోనే తలమా నికంగా వాల్మీకి కల్యాణమంటపంపూర్తయ్యేలాచూస్తామని ఎంపీఅంబికా లక్ష్మీ నారాయణ, ఎమ్మెల్యేఅమిలినేనిసురేంద్రబాబుహామీఇచ్చారు.వరదబాధితులకువిరా ళంఅందజేసినగ్రామస్తుడువిజయవాడవరదబాధితులసహాయార్థంయాటకల్లు గ్రామానికిచెందినగొల్లకాడప్పదంపతులు ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు, ఎంపీ అంబికాలక్ష్మీనారాయణలకు10,000రూపాయలు నగదును అందజేశారు..



# చిరుత దాడిలో దూడ మృతి

## తరచూ మూగజీవులపైఅడవి జంతువులు దాడి

## అటవీశాఖ అధికారులు పర్యవేక్షణ లోపంవల్లే ఈ దాడులు

## నష్టపోతున్న పాడిపశువులరైతులు

**శెట్టూరు అక్టోబరు09 (మనంన్యూస్) :** మండల పరిధిలోని చిన్నంపల్లి గ్రామంలో రైతు వేములవెంకటేశులు గేదె దూడను రాత్రి చిరుత దాడి చేసి చంపినట్లు రైతు తెలిపారు. నష్టపోయిన రైతుకు అటవీశాఖ అధికారులు రైతుకు న్యాయం చేసి గ్రామంలోకి చిరుత రాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలి గ్రామస్థులు కోరుతున్నారు.మండల పరిధిలో ఉన్న వివిధ గ్రామాలలో పాడిపశువులపైతరచూ ఈ దాడులు జరుగుతూనే ఉన్నాయి అయిన ఆశాఖ అధికారులు సక్రమంగా పర్యవేక్షణ చేయటంలో అధికారులు విఫలమయ్యారని మండల పరిలో ఉన్న పాడి రైతులు వాపోయారు. ఇప్పటికైనా సంభదిత అధికారులు స్పందించి పాడిరైతులకు న్యాయం చేయాలంటూ పాడిరైతులు కోరారు. అనంతరం చిరుత దాడిలో మృతి చెందిన గేదె దూడను పంచనామా చేసి రైతుకు న్యాయం చేస్తామని అధికారులు తెలిపారు.